RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 74 పేజీలు: 08 శుక్రవారం29 ఆగస్టు2025



## ఒకరు స్వాతిముత్యం.. మరొకరు ఆణిముత్యం

## సీఎం రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే

ప్రజా గొంతుక డెస్క్ వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించారు.సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. స్ట్రాటజిక్ లోకేషన్‌లో కట్టిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు తెలంగాణకు గుండెవంటిదన్నారు రేవంత్‌రెడ్డి. గతంలో నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే దశాబ్దాలుగా ఎల్లంపల్లి నిలబడిందన్నారు..ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు.. బీఆర్ఎస్ హయాంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లను ఒకే రకమైన సాంకేతికతతో కట్టారని చెప్పారు రేవంత్‌రెడ్డి. ఈ బ్యారేజీలన్నింటికి డిజైన్‌తో పాటు నిర్మాణం, నిర్వహణలో కూడా లోపాలు ఉన్నాయన్నారు. ఈ బ్యారేజీల్లో నీటినిల్వ క్షేమం కాదని ఎన్డీఎస్ఏ చెప్పిందని.. కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ విషయంలో కొందరు స్వాతిముత్యంలా నటిస్తున్నారంటూ పేర్కొన్నారు.

# రాష్ట్రంలో అన్ని చెక్‌పోస్టులు రద్దు

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖకు చెందిన అన్ని చెక్‌పోస్టులను రద్దు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో చెక్‌పోస్టుల వద్ద జరిగే నిర్లక్ష్యం, అవినీతి వంటి సమస్యలకు చెక్పెట్టింది.నిర్ణయంతో రాష్ట్ర సరిహద్దుల్లో వాహనాల రాకపోకలు సులభతరం కానున్నాయి. ఇప్పటివరకు బార్డర్ ప్రాంతాల్లో వాహనాలు ఆగి తనిఖీలు ఎదుర్కోవాల్సి వచ్చేది. దీని వలన సరుకు రవాణా, వాణిజ్య కార్యకలాపాలు ఆలస్యం కావడం, ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడటం లాంటి సమస్యలు ఎదురయ్యేవి.చెక్‌పోస్టులు తొలగించడం ద్వారా ఈ ఇబ్బందులకు ముగింపు లభించనుంది. రవాణా శాఖ వర్గాల సమాచారం ప్రకారం, భవిష్యత్తులో ఇ-టెక్నాలజీ ఆధారంగా వాహనాల తనిఖీలు, పన్నులు వసూలు చేసే విధానాన్ని మరింత బలోపేతం చేయనున్నారు




## జనసేనకు యువతే ప్రాణం..



ప్రజా గొంతుక డెస్క్ భవిష్యత్తు జనసేనదేనని, పార్టీకి యువతే ప్రాణమని, వారిని నాయకులు కలుపుకొని వెళ్లాలని అధినేత పవన్ కల్యాణ్ లెజిస్లేటివ్ మీటింగ్‌లో సూచించారు.



## రాష్ట్ర వ్యాప్తంగా 10 మంది మృతి

ప్రజా గొంతుక డెస్క్ రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో 10 మంది మృతి చెందినట్లు సమాచారం అందిందని డీజీపీ జితేందర్ తెలిపారు.చెరువులు అలుగులు పారడం, వాగులు ప్రమాదకరంగా పారుతున్న ప్రాంతాల్లో సూచికలు ఏర్పాటు చేయాలని ఆదేశించామని పేర్కొన్నారు. అన్ని జిల్లాల ఎస్పీలు, కమిషనర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారని చెప్పారు. డీజీపీ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని వివరించారు. కాగా, మెదక్ జిల్లా రామాయంపేటలోని ఎస్సీ మహిళా డిగ్రీ కళాశాలలో చిక్కుకున్న 350 మందిని, రామాయంపేట ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టల్‌లో చిక్కుకున్న 80 మందిని, కామారెడ్డిలోని జీఆర్ కాలనీలో నీటిలో చిక్కుకున్న 70 మందిని అగ్నిమాపక శాఖ సిబ్బంది సకాలంలో స్పందించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. దాదాపుగా 1500 మంది బాధితుల్ని అగ్నిమాపక శాఖ సిబ్బంది రక్షించినట్లు అగ్నిమాపక శాఖ డీజీ వై.నాగిరెడ్డి తెలిపారు. వరద, ముంపు ప్రాంతాల్లో పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సేవలందిస్తారని పేర్కొన్నారు.

## క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదికగా మారాలి

ప్రజా గొంతుక డెస్క్ క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదికగా మారాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణకు ఐటీ సంస్కృతి ఉందని రాష్ట్రంలోని ప్రతి కుటుంబం తమ పిల్లలు ఐటీ రంగంలో ఉండాలని కోరుకుంటున్నారని%ొ% అలానే క్రీడా సంస్కృతి రావాలని తాను అభిలషిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. క్రీడా రంగం ప్రోత్సాహానికిగానూ గతంతో పోల్చితే 16 రెట్లు బడ్జెట్ పెంచామని సీఎం వివరించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని సీఎం తెలిపారు.



## హైదరాబాద్ కు రానున్న బీచ్

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్‌కు త్వరలోనే ఒక వినూత్నమైన ఆకర్షణ రాబోతుంది. నగర శివారులోని కొత్వాలగూడలో రూ. 225 కోట్ల వ్యయంతో ఆర్టిఫిషియల్ బీచ్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ప్రాజెక్టును దాదాపు 35 ఎకరాల విస్తీర్ణంలో డిసెంబర్ నెల నుంచి మొదలు పెట్టనున్నారు. సముద్రం లేని నగరంలో ఒక కృత్రిమ బీచ్ ను ఏర్పాటు చేయాలనే ఆలోచన పర్యాటక రంగానికి ఒక కొత్త దిశానిర్దేశం చేస్తుంది. ఈ ప్రాజెక్టు పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్షిప్ పద్ధతిలో అభివృద్ధి కానుంది. ఈ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ ప్రజలకు మరియు పర్యాటకులకు ఒక కొత్త అనుభూతి లభిస్తుంది.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం29 ఆగస్టు2025

# అలుగు పారుతున్న కాసాల పెద్ద చెరువు..



ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు28// గత రెండు మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కు హత్నూర మండలంలోని చెరువులు, కుంటలు, జల కళ సంతరించుకున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి కాసాల పెద్ద చెరువు అలుగు పారుతుంది. కాగ గత ఏడాది సరైన వానలు కురవక పంటలు సాగు చేసుకోలేక పోయాం కాని, ఈ సారి సమృద్ధిగా వర్షాలు కురిసి పెద్ద చెరువు అలుగు పారడం సంతోషంగా ఉందని గ్రామస్తులు ,రైతులు,యువకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఇదిలాఉండగా చెరువు అలుగు పారడంతో స్థానికులు, మత్స్యకారులు, రైతులు చెరువును చూడడానికి తండోప తండాలుగా వెళ్లుచున్నారు.



# కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితి
## పై జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క టెలికాన్ఫరెన్స్

ప్రజా గొంతుక. న్యూస్ కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితులపై జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, కలెక్టర్, ఎస్పీతో పాటు అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.అధికారులు జిల్లాలోని వర్షాల తీవ్రత, వరద ఉధృతి, నష్టపరిస్థితులపై మంత్రికి వివరాలు అందించారు. వర్షం తగ్గుముఖం పట్టినప్పటికీ, ఎలాంటి అప్రమత్తత లోపం జరగకుండా చూడాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. వర్షం పూర్తిగా ఆగే వరకు సహాయక చర్యలు నిరంతరం కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు.మంత్రి సీతక్క ఆదేశాలు:ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు ప్రత్యక్ష పర్యటనలు నిర్వహించాలి.లోతట్టు ప్రాంతాల ఇళ్లను పరిశీలించి, నీరు చేరిన ఇళ్లలోని ప్రజలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలి.నీటి ముంపు ఉన్న ఇళ్ల నుంచి నీరు బయటికి పంపే చర్యలు చేపట్టాలి.విద్యుత్, వ్యవసాయ, మంచినీటి సరఫరా, పంచాయతీరాజ్ శాఖలు తక్షణం నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలి.అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలకు మనోధైర్యం కల్పించాలి.గ్రామాల్లో శానిటేషన్ పనులను వేగవంతం చేసి వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలి.వాగులు, చెరువుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలి.ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరికలు జారీ చేసి ప్రజలను అప్రమత్తం చేయాలి.ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా అత్యంత జాగ్రత్తలు పాటించాలి.వాతావరణం అనుకూలించగానే స్వయంగా జిల్లాలో పర్యటించి పరిస్థితులను సమీక్షిస్తానని మంత్రి సీతక్క తెలిపారు.



# అంగన్వాడి టీచర్, ఆయాలను విధుల నుండి తొలగింపు.

నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ హేమా భార్గవి. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 28:మెదక్ జిల్లా. శివంపేట మండలం, రత్నాపూర్ అంగన్వాడి విధుల పట్ల నిర్లక్ష్యం వహించి, పిల్లల అస్వస్థ కారణమైన అంగన్వాడీ టీచర్ నవీన, ఆయా రాజమ్మను జిల్లా కలెక్టర్ విధులను తొలగించి నట్లు నర్సాపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ హేమ భార్గవి మేడం తెలిపారు. గురువారం శివంపేట మండలం రత్నాపూర్ లో గ్రామస్తులతో సిడిపిఓ హేమబర్గవి శివంపేట సెక్టార్ సూపర్వైజర్ సంతోష సమావేశం నిర్వహించారు. రత్నాపూర్ అంగన్వాడి కేంద్రంలో తాగునీటిలో సుందెలుక పడడంతో ఆ నీళ్లు తాగిన ఎనిమిది మంది చిన్నారులు అస్వస్థత గురికాగా జిల్లా కలెక్టర్, డిహెచ్ఎంవో , మహిళా శిశు సంక్షేమ శాఖ ఆర్జెడి, జిల్లా బి డబ్ల్యూఓ , అధికార యంత్రాంగం తక్షణం అప్రమతమై పిల్లలకు మూడు రోజులపాటు మెరుగైన వైద్యం అందించి వారిని సంపూర్ణ ఆరోగ్యం గా ఉండేలా కృషి చేశారు. ఈ విషయమై అధికారుల ఆదేశాల మేరకు రత్నాపూర్ లో పిల్లల తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులతో సమావేశం నిర్వహించగా అంగన్వాడి టీచర నవీన ఆయాల రాజమ్మపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టీచర్, ఆయాను విధుల నుంచి తొలగిస్తున్నట్లు తెలిపారు. రత్నాపూర్ అంగన్వాడి కేంద్రం బాధ్యతలను మరో అంగన్వాడి టీచర్ కు బాధ్యతలు అప్పగించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో అంగన్వాడీ టీచర్, ఆయాలను నియమించేందుకు కృషి చేస్తామని తెలిపారు.



# మున్నూరు కాపు ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు.

విగ్రహ దాత వారాల శ్రీకాంతును సన్మానించిన సంఘం సభ్యులు. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 28: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని సంఘం సభ్యులు వారల శ్రీకాంత్ ఇప్పించడం జరిగింది. సంఘం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం విగ్రహ దాత వారాల శ్రీకాంత్ ను శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు మున్నూరు కాపు సంఘం సభ్యులు తెలియజేయడం జరిగింది.

# ప్రపంచ స్థాయిలో మెరిసిన మన ఆదివాసి బిడ్డ

వెంకటాపురం ఆగస్టు 28 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్: ములుగు జిల్లా వాజేడు మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన నిరుపేద ఆదివాసి యువకుడు మోడెం వంశీ ప్రపంచ స్థాయి క్రీడా రంగంలో గొప్ప విజయం సాధించాడు.



యూఎస్, లో జరిగిన ప్రపంచ జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో 68 కిలోల విభాగంలో ప్రథమ స్థానం సాధించి దేశ గౌరవాన్ని నిలబెట్టాడు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన వంశీ, తన కృషి, ప్రతిభతో అంతర్జాతీయ వేదికపై మెరిసి, తెలంగాణకు, ములుగు జిల్లాకే వన్నె తెచ్చాడు. భారత్ తరపున పోటీల్లో పాల్గొని స్వర్ణ పతకం సాధించడంతో, అధికారులు, ఆదివాసి సంఘాల నాయకులు, ప్రజానీకం అతడిని అభినందించారు. భారత్ కు తిరిగి రాగానే మోడెం వంశీకి ఘన సత్కారాలు, సన్మానాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కాగా మోడె%శీ% వంశీ కి మన రాష్ట్రం తరఫున ఆర్థిక సహాయం చేయాలని ఆదివాసీ సంఘాలు నాయకులు కోరుకుంటున్నారు. మన అడవి బిడ్డ మేడెం వంశి ప్రభుత్వం తరపున శిక్షణ ఇప్పించాలి. అందుకు ఆయన ఖర్చు అంతా ప్రభుత్వం భరించాలి. మన రాష్ట్ర గౌరవాన్ని ప్రపంచ,స్థాయిలో నిలిపినందుకు ఆదివాసి సంఘాలు, మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# బాలాపూర్ భారీ గణనాథుడి సన్నిధిలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28) రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలో బాలాపూర్ లో ని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాలాపూర్ గ్రామంలో ప్రతిష్ఠించిన భారీ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, పట్లోళ్ల యువకిశోరం కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %-% "గణనాథుడి సాక్షిగా తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు.అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. బాలాపూర్ బీసీ యూత్ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, ఒంగేటి లక్ష్మీ లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, గుండోజి రఘునందన్ చారి, చిగురింత పెద్ద నరసింహారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, మున్నా, జూకంటి సురేష్ గౌడ్, అరవింద్ గౌడ్, కొప్పుల రాజు, తిమ్మని గిరేష్, ఒంగేటి అశ్విన్ రెడ్డి, ఎల్మటి సుమంత్ రెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, అలాగే మాజీ కార్పొరేటర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, స్థానిక నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



బోనకల్ తహసీల్దార్ మద్దెల రమాదేవి ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు నాలుగు రోజుల వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణం శాఖ తెలపడం జరిగిందనీ.కావున బోనకల్ మండల ప్రజలు ఆయా గ్రామాల్లో వర్షాల కారణంగా ఎవరు బయటకు వెళ్ళరాదని తెలిపారు వ్యవసాయ పనులకు గాని చేపలు పట్టుటకు గానీ పశువులు గొర్రెలను తీసుకొని గాని ఎవరూ వెళ్లరాదని. అలాగే పాత ఇండ్లలో కూలిపోయే ఇండ్లలో వారు ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని వాగులు పరివాహక ప్రాంతాలైన గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్ని గ్రామలో ప్రజలు అందరూ జాగ్రత్తగా ఉండాలని మీడియా ద్వారా తెలుపుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# మండలప్రజలుఅప్రమత్తంగాఉండాలి




చింతకాని ఎస్ఐ నాగుల్ మీరా ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నాగుల మీరా సూచించారు. అత్యవసరమైతేనే తప్ప బయటకు రావద్దని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని,వాగుల వద్ద చెరువుల వద్ద మునేటి పరివాహక ప్రాంత ప్రజలు చేపల వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు. ప్రమాదవశాత్తు ఎవరైనా ప్రవాహ ఉధృతిలో చిక్కుకున్న ఇతర అత్యవసర సమయాల్లో డయల్ 100 ను సంప్రదించాల్సిందిగా ఆయన అన్నారు.ఎట్టి పరిస్థితులను ప్రమాదాలను కోరి తెచ్చుకోవద్దని ఆయన హితవు పలికారు.

# ట్రాక్టర్ మోటార్ సైకిల్ డీకొని పలువురికి గాయాలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం కుంట్ల గూడెం గ్రామానికి చెందిన బి కిష్టయ్య 50 మరియు అతని భార్య స్వరూప 40 కూతురు శిల్ప 20 (సంవత్సరాలు)తో కలిసి రోజువారి పనుల్లో భాగంగా మోటార్ సైకిల్ పై వెళ్తుండగా టాక్టర్ ఢీకొని తీవ్ర గాయాల పాలు కావడం జరిగింది.ఈ ఘటన జరిగిన వెంటనే చౌటుప్పల్ 108 సిబ్బంది ఈఏంటీ జి శివ పైలెట్ ఎం అశోక్ వెంటనే ఘటన స్థలానికి కి చేరుకొని శతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి చౌటుప్పల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు తరలించి,మెరుగైన వైద్యం కోసం మళ్లీ చౌటుప్పల్ సిహెచ్సి నుండి నలగొండ జిజిహెచ్ కు తరలించడం జరిగింది.

# గణేష్ మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించండి

... ఏడీఈ అనురాధ ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు రెండు రోజుల నుండి నిరంతరం కురుస్తున్న భారీ వర్షాలకు గణేష్ మండపాలలో ఏర్పాటుచేసిన విద్యుదీకరణ పనులను నిర్వాహకులు మరియు ఎలక్ట్రీషియన్స్ ఎప్పటికప్పుడు పరిశీలించుకుని విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా మధిర సబ్ డివిజన్ ఏడీఈ అనురాధ తెలియజేస్తున్నారు. మండపాల వద్దకు వచ్చే భక్తులకు అసౌకర్యంగా మరియు ప్రమాద భరితంగా విద్యుత్ సర్వీస్ వైర్లు క్రిందకు వేలాడేటట్లుగా లేకుండా చేయడం, అదేవిధంగా వర్షం కారణంగా మండపాల ముందు నిల్వ ఉండే నీటిలో విద్యుత్ సరఫరా వైర్లు లేకుండా జాగ్రత్త వహించడం మరియు స్విచ్ బోర్డులను మండపాల్లో పిల్లలకు పెద్దలకు అందకుండా ఉండే రీతిలో ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నారు. మండపాలలో మరియు ప్రాంగణంలో విద్యుత్ సరఫరా అయ్యే సమయంలో ఏమాత్రం అప్రమత్త వహించిన విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది కావున నిర్వాహకులు మరియు ఎలక్ట్రీషియన్స్ తగు జాగ్రత్తలు వహించవలసిందిగా కోరుతున్నాము.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వెల్మకన్నె గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్లగొండ నుండి వెల్మకన్నె మీదుగా చౌటుప్పల్ కు బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. గురువారం గట్టుప్పల మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలో సిపిఎం ఇంటింటి కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గట్టుప్పల రోడ్డు నుండి




స్కూల్ వరకు, చాపల మారయ్య ఇంటి నుండి సెంటర్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని ఆయన ప్రభుత్వానికి కోరారు. 10 వార్డులలో సీసీ రోడ్లు, మురికి కాలువలు సరిగ్గా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ డిపో నుండి ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, వెల్మ కన్నె మీదుగా చౌటుప్పల్ కు బస్సును నడిపించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కొన్ని కాలనీలో వర్షాలు రావడంతో రోడ్డు గుంతల మయంగా మారుతుందని, కొన్ని కాలనీలో సీసీ రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నార ని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలుగా ప్రజా సమస్యలను పరిష్కరించకుండా భావోద్వేగాలను రెచ్చగొడుతూ విధ్వంస పాలన కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికలు లేకపోవడం వలన గ్రామాల్లో ప్రజా సమస్యలు పరిష్కారం కావడంలేదని ఆయన అన్నారు.చీకటిమామిడి మెయిన్ లైన్ వలన వెల్మ కన్నె ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించి గట్టుప్పల మెయిన్ లైన్ ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య, సిపిఎం నాయకులు టేకుమెట్ల కృష్ణ, పడసబోయిన యాదగిరి, అబ్బయ్య, అంజయ్య, గంగన్న గోని మహేష్, రేవెల్లి సత్తయ్య, లింగయ్య, నరసింహా, పడస బోయిన రాములు, పడసబోయిన లింగయ్య, చాపల రమేష్, వరికుప్పల నరసింహా, దోటి వెంకటేశం, చిక్కుల బుచ్చయ్య, వల్లూరు అంజయ్య, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేర్మటలో మురికి కాల్వలు లేక ప్రజలుతీవ్ర

## ఇబ్బందులు:సిపిఎం చండూరు మండల కార్యదర్శి

జెర్రిపోతుల ధనంజయ (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ, చండూర్): చండూరు మండల పరిధిలోనినేర్మట గ్రామంలో మురికి కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. గురువారం చండూరు మండల పరిధిలోనినేర్మట గ్రామంలో సిపిఎం ఇంటింటి కార్యక్రమంలో భాగంగా సిపిఎం




నాయకులతో కలిసి మురికి కాలువను ఆయనపరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మురికి కాల్వలు సరిగ్గా లేకపోవడం వలన ఈగలు, దోమలు ఇండ్లలోకి ప్రవేశించడం వలన వర్షాలు కురవడంతో సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. కొన్ని కాలనీలో వర్షాలు రావడంతో రోడ్డుగుంతల మయంగా మారుతుందని ఆయన అన్నారు. ఈ కాలనీ ప్రజలకు అసౌకర్యంగా ఉందని, గతంలోఎన్నోసార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించిన గాని పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేర్మట బస్టాండ్ ఆవరణలో మురికి కాలువ సరిగ్గా లేక వర్షాలు రావడంతోబురద మయంగా మారిందని,దోమలు, ఈగలు ఇంట్లోకి ప్రవేశించడం వలన రోగాల బారిన పడే అవకాశం ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు వెంటనే మురికి కాలువ కాల్వల నిర్మాణం చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలుగా ప్రజా సమస్యలు పరిష్కరించకుండా భావద్వేగాలను రెచ్చగొడుతూ విధ్వంసం పాలన కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడం వలన మున్సిపాలిటీలో గాని, గ్రామాల్లో గాని ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మురికి కాల్వల మరమత్తు పనులు వెంటనే చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శిఈరటి వెంకటయ్య, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బల్లెం స్వామి, నారపాక శంకరయ్య, బొమ్మర గోని యాదయ్య, కలిమెర సైదులు, కొత్తపల్లి వెంకన్న, కర్నాటి యాదయ్య, కలిమెర బిక్షమయ్య, సత్తమ్మ, జానమ్మ, లక్ష్మమ్మ,వెంకన్న, సోనగోని నరసింహా,తదితరులు పాల్గొన్నారు.

# గణనాథునికి పూజలో ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు

కూకట్ పల్లి ఆగస్టు 28 ( ప్రజా గొంతుక )కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ గణేష్ యూత్ అసోసియేషన్ కర్క మహేష్, రమేష్ పాటిల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి



గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్క డాకయ్య, కర్క రవీందర్,కర్క శ్రీకాంత్, భరత్,కర్క బిట్టు, కర్క లోహిత్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్లు వెంటనే పెంచాలి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఈనెల 30వ తారీఖున బోనకల్లు మండల కేంద్రంగా ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు జరగబోయే చేయూత పెన్షన్ దారుల మహా గర్జనను విజయవంతం చేయాలనిమేకల రాజా (ఎంఆర్పిఎస్ మధిర మండల అధ్యక్షులు.) పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేయూత పెన్షన్ దారులకు 2000 ల రూపాయల పెన్షన్ 4000 ల కు



పెంచాలని అలాగే 4000 ల రూపాయల పెన్షన్ 6000 ల కు పెంచాలని బోనకల్ లో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ప్రజలు అధైర్యపడవద్దుపాలనయంత్రాంగంఅండగా ఉంది

మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రజా గొంతుక( మెదక్ ప్రతినిధి ఆగస్టు 28) వరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని వరద సహాయక చర్యలపై ఇప్పటికే కోటి రూపాయలు మంజూరు చేశామని అత్యధిక నిధుల మంజూరు కి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ప్రత్యేక అధికారి డాక్టర్ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఇతర శాఖల జిల్లా అధికారులతో మెదక్ జిల్లా భారీ వర్షాలు వరదలు సహాయక చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒరిస్సాలో ఏర్పడిన ఉపరితల ద్రోని వలన మెదక్ జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్నాయన్నారు 40 సంవత్సరాలలో మెదక్ జిల్లాలో ఇంత మేరకు అత్యధిక భారీ వర్షపాతం చూడలేదన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వరదల వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని తక్షణ సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించినట్లు వివరించారు. పునరావాస కేంద్రాల్లో వరద బాధితులకు జిల్లా యంత్రాంగం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. వరద నీరు చేరి బిల్లింగ్ పైకి చేరుకున్న ప్రజలను హెలికాప్టర్ ద్వారా తరలించాలని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనపల్లి రోహిత్ రావు గారు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని వాతావరణ ప్రతికూల ప్రభావంతో హెలికాప్టర్ వెళ్లలేని పరిస్థితి నెలకొందని చెప్పారు. విపత్తు నిర్వహణ బృందం సహాయక చర్యలు నిమగ్నమై వారిని పునరావస్



కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు. ఏ సమయంలోనైనా మెదక్ జిల్లాకు రావడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. జిల్లా అధికారులు సమస్యనైనా తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతామని వివరించారు.అనంతరం ఇరిగేషన్ వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల వారీగా వరద నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలోజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రకృతి విపత్కర పరిస్థితిలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి జిల్లా పాలన యంత్రాంగం అప్రమత్తంగా ఉందన్నారు.మెదక్ జిల్లా భారీ వర్షాలు వరద ఉధృతిపై హవేలి ఘనపూర్ మండలం జలదిగ్బంధంలో చిక్కుకుందనిఅత్యధికంగా 300 మిల్లీమీటర్లు మీటర్స్ వర్షపాతం నమోదయిందని తెలిపారు.పాపన్నపేట నిజాంపేట్ శంకరంపేట్, రామాయంపేట మండలాల్లో 200 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదయింది అన్నారు. ఎస్డిఆర్ఎఫ్ (03) బృందాల సిద్ధంగా ఉన్నాయని, 40 మంది ఆర్మీ బెటాలియన్ రంగాల్లో ఉందన్నారు, రామాయంపేటలో వరద ఉధృతి వలన మిషన్ భగీరథ పైప్లైన్ డ్యామేజ్ అవ్వడం జరిగిందని వెంటనే పునరుద్ధరించడం జరిగిందన్నారు. పంచాయతీరాజ్ , రోడ్ల భవనాల శాఖ,ఇరిగేషన్ వరద నష్టాలను శాఖలు. తాత్కాలిక మరమ్మత్తులపై దృష్టి సారించారని, వరద ఉధృతి తగ్గిన వెంటనే . శాశ్వత మరమ్మత్తులపై చర్యలు చేపడతామన్నారు. ఆర్డీవోలుమండల ప్రత్యేక అధికారులు, పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలు నిమగ్నమై ఉందన్నారు అనంతరం మంత్రివర్యులు పునరావాసకేంద్రాలలో ప్రజల సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు, హెల్త్ క్యాంపును సందర్శించి ఎటువంటి అనారోగ్య పరిస్థితి తలెత్త కుండా చికిత్సలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలు వరదల కారణంగా మెదక్ జిల్లాలో అధికనష్టం జరిగింది

వరద నష్టాన్ని అంచనా మేరకు చర్యలు తీసుకుంటాంజిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 28)గురువారం మెదక్ జిల్లా వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు హవేలీ ఘన్పూర్ మండలం లింసాన్పల్లి తండా వల్లే దారి, తిమ్మాయపల్లి వెళ్లే మార్గంలోని బ్రిడ్జ్ తిమ్మాయపల్లి వెళ్లే మార్గంలోని బ్రిడ్జ్ ను బూరుగుపల్లి రోడ్డును మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి మంత్రి పరిశీలించారు.ఈ సందర్భంగా భారీ వర్షాలు వరదలు జిల్లాను అతలా కుతలం చేశాయని భారీ నష్టం ఏర్పడిందన్నారు వరద నష్టాన్ని అంచనాయవేసి తద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సమస్యలపై జిల్లా విద్యాశాఖ అధికారి ఆరా

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 28 / కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) బి. నాగలక్ష్మి ఈరోజు చుంచుపల్లి మండలంలోని బాబు క్యాంప్ గ్రామంలో ఉన్న పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో ఆమె విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.భవిత సెంటర్లో ప్రత్యేక అవసరాలున్న పిల్లలతో ముఖాముఖి మొదటగా, ఆమె బాబు క్యాంప్ ప్రైమరీ స్కూల్లోని భవిత సెంటర్ను సందర్శించారు. అక్కడ ప్రత్యేక అవసరాలున్న (వికలాంగుల) పిల్లలతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం, ఆమె ప్రైమరీ స్కూల్ విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు యూనిఫామ్స్ సక్రమంగా అందాయా, టీచర్లు పాఠాలను సరిగా బోధిస్తున్నారా, అవి అర్థమవుతున్నాయా అని అడిగారు. కొందరు విద్యార్థులను ఎక్కాలు అడిగి వారి విద్యా స్థాయిని పరిశీలించారు. ఈ సందర్భంగా, ఆన్లైన్ అటెండెన్స్లో టీచర్లకు ఎదురవుతున్న సమస్యలను ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ డీఈఓ దృష్టికి తీసుకువచ్చారు.జిల్లా పరిషత్ హైస్కూల్లో మధ్యాహ్న భోజన తనిఖీతరువాత, ఆమె పక్కనే ఉన్న బాబు క్యాంప్ జిల్లా పరిషత్ హైస్కూల్ను సందర్శించారు. అక్కడ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, మెనూ ప్రకారం వంటలు వండుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం కావడంతో పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెడ్ మాస్టర్కు సూచించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి ఎంపీడీఓ సుభాషిని, ఎంఈఓ బాలాజీ, హైస్కూల్ హెడ్ మాస్టర్ మరియు పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# తిమ్మిరిగూడెం గ్రామంలో వైద్య శిబిరం.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న తిమ్మిరిగూడెం గ్రామంలో డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.ఐదుగురికి జ్వరం ఉన్నది. వారికి ఆర్ డి టి మలేరియా పరీక్షలు చెయ్యడం జరిగింది వారికి మలేరియా లేదు వారికి మాములు జ్వరం అని గుర్తించి మందులు ఇవ్వడం జరిగింది.ఈ ఆరోగ్య శిబిరంలో సాధారణ వ్యాధులకు మందులు ఇవ్వడం జరిగింది జ్వరాలు వస్తే అశ్రద్ధ చెయ్యకుండా పీ హెచ్ సి కి రాగలరు.పీ హెచ్ సి లో అన్ని రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని





చెప్పడం జరిగింది.సురక్షితమైన సుఖప్రసవం కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తప్పకుండా రావలెను అని చెప్పడం జరిగింది. అలాగే వర్షాకాలం కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీళ్లు నిల్వలేకుండా చూసుకోవలనిదోమ తెరలను వినియోగించుకోవలనిఎల్లపుడు పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని చెప్పడం జరిగింది.డాక్టర్ నగేష్ మెడికల్ ఆఫీసర్.బాబురావు హెచ్ ఈ ఓ.వీరమ్మ ఏ ఎన్ ఎమ్.సుబ్బారావు హెల్త్ అసిస్టెంట్.రమాదేవి ఆశా కార్యకర్త తదితరులు పాల్గోనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం29 ఆగస్టు2025

# శివ సాయి కాలనీలో, పొంగి, ప్రవహిస్తున్న డ్రైనేజీలు, తీవ్ర ఇబ్బందులో,ప్రజలు :సత్తుపల్లి ఆగష్టు 28

,ప్రజా గొంతుక న్యూస్ :డ్రైనేజీ నీటితో మునిగిపోయిన శివ సాయినగర్ కాలనీ.కాలనీ వాసుల గోడును పట్టించుకోని అధికారులు.దోమల భారినపడి రోగాలపాలవుతున్న ప్రజలు. సత్తుపల్లి పట్టణం కాకర్లపల్లి రోడ్లో గల శివ సాయి నగర్ గత కొన్ని సంవత్సరాలుగా సరైన డ్రైనేజీ లేక వర్షాకాలంలో వరదలు రావడం వల్ల డ్రైనేజీ పొంగి శివ సాయి నగర్ కాలనీ అంతా ఆ డ్రైనేజీ నీళ్లతో మునిగిపోతుంది. ఎన్నో సంవత్సరాలుగా శివ







సాయి నగర్ కాలనీలో నివసిస్తున్న ప్రజలు గత ప్రభుత్వాన్ని అలాగే అధికారులను ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేదు కదా కాలనీ వైపు కన్నెత్తి కూడా చూడలేదు. అయితే ఇప్పుడున్న ప్రభుత్వము మరియు అధికారులు శివ సాయి నగర్ కాలనీకి వచ్చి కాలనీలో ఉన్న సమస్యలను తెలుసుకుని తప్పకుండా డ్రైనేజీ సమస్యను మరియు సిసి రోడ్లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు కానీ నేటి వరకు నెరవేర్చలేదు. అందువల్ల కాలనీ ప్రజలు వర్షాకాలంలో సీజనల్గా వచ్చే వ్యాధులు జ్వరాలు డెంగ్యూ మలేరియాతో ఇబ్బంది పడుతున్నారు. అంతేకాదు గడిచిన రెండు రోజుల నుంచి వస్తున్న ఎడతెరిపిలేని వర్షాల వల్ల డ్రైనేజీ పొంగి రోడ్లపై నుంచి ఇళ్లలోకి వరద నీరు చేరుతుంది దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ప్రత్యక్షంగా పరిశీలించి అధికారుల ద్వారా వెంటనే ఈ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని శివ సాయి నగర్ కాలనీ వాసులందరూ కోరుతూ ఉన్నారు. దీనిని పట్టించుకోకపోతే ఇలాగే డ్రైనేజీ పొంగి ఇళ్లలో నీరు వస్తే కాలనీలో ఉన్న ప్రజలందరూ రోగాల బారిన పడవలసి వస్తుందని ఆవేదన చెందుతున్నారు.మా కాలనీవాసుల అభ్యర్థనను త్వరగా అధికారులు పరిష్కరించకపోతే కాలనీ వదిలి వెళ్లిపోయే పరిస్థితి ఉంటుందని వాపోయారు.

# అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి సీపీఎం...

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:28అర్హులైన నిరుపేదలు అనేక సంవత్సరాలుగా ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని ముకుందాపురం గ్రామంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. గత 10,12 సంవత్సరాలుగా ఇండ్లు లేక నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారని వారిని గుర్తించడంలో స్థానిక నాయకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అర్హులకు కాకుండా అనార్హులను ఎంపిక చేశారని మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు విద్యుత్ మీటర్లు ఇంటి పన్నులు కడతానే ఇస్తామని అభ్యంతరాలు పెడుతున్నారని, ఇంటి స్థలాలు ఉండి ఇల్లు లేని వారికి గ్రామపంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్ను ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు, కరెంటు మీటర్లను లబ్ధిదారుల పేరా మంజూరు చేయాలని వారు అన్నారు. వీధులన్నీ కొద్దిపాటి వర్షానికి జలమయమై పోతున్నాయని, రాకపోకలకు ఇబ్బందిగా మారింది అని,, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయి దోమలకు నిలయంగా మారిపోయాయని, ఇలాగే ఉంటే ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందని, డ్రైనేజీలను సక్రమంగా నిర్వహించి ప్రజా ఆరోగ్యని కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు మలికంటి చంద్రశేఖర్, పోలోజు సుదర్శన్, లెంకలపల్లి పరిపూర్ణాచారి, రామ్ మల్లయ్య, రొయ్య శ్రీను, చిట్టిమల్ల నవీన్, కొండబోయిన వెంకన్న, సలికంటి పెద్దలు, షేక్ రంజాన్ తదితరులు పాల్గొన్నారు














# గ్రామశాఖ ఆధ్వర్యంలో, స్థానిక, సమస్యలపై సిపిఎం సర్వే.సత్తుపల్లి ఆగష్టు 28

,ప్రజా గొంతుక: తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో సిపిఎం గ్రామశాఖ స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించింది ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న అనేక సమస్యలు వారి దృష్టికి వచ్చాయి ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అయినా బ్రిటిష్ పాలన మించి పన్నులు పేరుతో పేద ప్రజలను దోపిడీ చేస్తున్నాయని ఈ సొమ్మును కార్పొరేటర్లకు రాయితీల పేరుతో కట్టబెడుతున్నారని అన్నారు కనీసం ఇల్లు లేని పేదలు ఇప్పటికీ అనేకమంది ఎదురుచూస్తున్నారని అన్నారు ఇప్పటివరకు ఇచ్చిన సంక్షేమ పథకాలు సరైన పద్ధతిలో అందకపోవటం వలన పేదలు మరింత నిరుపేదలుగా మారుతున్నారని అన్నారు గత ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు సగంలో ఆగిపోయాయని వెంటనే ఆగిపోయిన ఇళ్లను పరిశీలించి అర్హులైన పేదలకు ఈ ప్రభుత్వం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వెనకబడిన తరగతులు దళితవాడలో కరెంటు రోడ్డు డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులు లేనందున గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేని కారణంగా దోమలకు నిలయంగా మారి అంటు రోగాలు, ప్రబలుతున్నాయని వెంటనే స్థానిక గ్రామపంచాయతీలకు నిధుల విడుదల చేసి ప్రజా ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో,పార్టీ శాఖ కార్యదర్శి కట్టా దుర్గారావు, ఐలూరి రామిరెడ్డి, ఐలూరి ఆదినారాయణరెడ్డి, ఐలూరు సత్యనారాయణరెడ్డి, ఐలూరు కోటిరెడ్డి, బండి గోపి, బి మాధవరావు ఈలప్రోలు గోపి, ఎక్కిరాల భాస్కరరావు, ఐలూరి శ్రీనివాస్ రెడ్డి, నెర్సుల రాములు, ఐలూరి చరపతి రెడ్డి, నెర్సుల తిరుపతిరావు, పామర్తి సత్యం, పామర్తి వెంకటేశ్వర్లు,చల్లా హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# వరద ఉద్ధృతి ప్రాంతాలను పరిశీలించిన ఎస్సై వెంకన్న

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ వర్షాల ( హెవీ రైన్స్ ) కారణంగా వరదలు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి.ఎస్సై పొదిలి వెంకన్న తమ సిబ్బందితో కలిసి వెళ్లి వాగులు ప్రవహిస్తున్న కల్వర్టు ప్రాంతాలను పరిశీలించారు.ముందుగా కలకోట రాళ్లవాగుపై వరద నీరు పొంగి ప్రవహిస్తున్న కల్వర్టును పరిశిలించారు,అటుగా ప్రయాణం చేసే కలకోట రాయన్నపేట ప్రయాణికుల రాకపోకలు బంద్ చేసిన్నట్లు తెలిపారు,అనంతరం చిన్నబిరవల్లి గ్రామం,పెద్దబిరవల్లి గ్రామ ఈశాన్య రోడ్డు వద్ద పొంగి ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించారు వరదలు తగ్గుముఖం పట్టేవరకు స్థానిక గ్రామాల ప్రజల రాకపోకలు జరగకుండా పంచాయతీ ట్రాక్టర్లు అడ్డుగా ఏర్పాటు చేశారు.కావున ఆయా గ్రామాల ప్రజలు వరదలు తగ్గు ముఖం పట్టే వరకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకన్న తెలిపారు.




# వయోజన విద్యా కేంద్రాల నిర్వహణకు సర్వం సిద్ధం:మిరియాల రాజు: సత్తుపల్లి ఆగష్టు 28,

ప్రజా గొంతుక: వ్యవస్థాపకులు షాలేం ప్రేయర్ మినిస్ట్రీ చెన్నై కి చెందిన లిటరసి ఇంటర్ ఇండియా ట్రస్ట్ వారి ఆర్థిక భాగస్వామ్యంతో అక్షరాస్యత సాధనయే లక్ష్యంగా వయోజన విద్యా కేంద్రాలను ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ%శీ%లో గల రైతు వేదిక సమావేశ మందిరంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఫిజియోథెరపీ డాక్టర్ వీర్ల కిరణ్ కుమార్ హాజరై శిక్షణ పొందిన టీచర్స్ కు పలకలు బ్లాక్ బోర్డ్స్, లైట్లు, పుస్తకములును పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ వయోజనులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని అక్షరాస్యతను సాధించాలని తెలియజేశారు.ఇది గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో దోహదం చేస్తుందని చెప్పారు. అక్షర జ్ఞానం ఉంటే కుటుంబం, జీవితంలో,ఆరోగ్యంలో పరిసరాలలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో షాలేం ప్రేయర్ మినిస్టర్ చీఫ్ ఫంక్షనర్ సిజెడబ్ల్యూకే జాన్ బాబు పాల్గొని అందరూ 100% అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు మిరియాల రాజు ఉపాధ్యాయులకు సర్టిఫికెట్స్, బుక్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో: ప్రాజెక్టు ఆఫీసర్స్ మిర్యాల రవి, కాటుంగ నాగేంద్రబాబు, యానిమేటర్స్ మొదలైన వారు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రులు.. జాగ్రత్తగా ఉండండి....

యం. యన్. ఆర్ ఫౌండేషన్...మంద నరేందర్ రెడ్డి (నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:28 విఘ్నాలు తొలగి అంతా మంచే జరగాలని కోరుతూ గణపతి విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి సందడి మొదలైంది. ఈ క్రమంలో నిర్వాహకులు నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. విగ్రహాలు తరలించ్చేటప్పుడు,





విద్యుత్ వైర్లతో, మండపాల్లో జాగ్రత్తగా ఉండి భక్తిశ్రద్ధలతో నవరాత్రులు పూజలు చేయాలని పోలీసులు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు మరియు యం యన్ ఆర్ ఫౌండేషన్ మంద నరేందర్ రెడ్డి చెబుతున్నారు. అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు.

# గురుకులాల సమస్యను పరిష్కరించాలి.

పెండింగ్ లో ఉన్న సంక్షేమ హాస్టల్స్ డేట్ బిల్లులు విడుదల చేయాలి.. పి డి ఎస్ యు.... ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం గురుకులాలలో సమయాపాలన పాటించని ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి......జిల్లా కలెక్టర్ అనుదీప్ కి వినిస్పత్రం అందజేయడం జరిగింది.....ఈరోజు పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాల ప్రభావం వల్ల గురుకులాలలో నీరు చేరి అన్నం తినే ప్లేస్ లో బురదమయం కావడం జరిగింది గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థులు తడుచుకుంటూ చదువులు కొనసాగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో సమస్యను పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న సంక్షేమ హాస్టల్ డేట్ బిల్లును విడుదల చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది..ఈ సందర్భంగా పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాల ప్రభావం వల్ల గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థులు తడుచుకుంటూ విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారు అద్దె భవనాలతో నడుపుతున్న హాస్టల్స్ మరియు గురుకులాల సొంత భవనాలను ఏర్పాటు చేయాలని పెండింగ్లో ఉన్న హాస్టల్స్ డేటు బిల్లులను విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు గురుకులాలలో ఆశ్రమ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ హాస్పిటల్ పాలయ్యారు అయిన ఇంతవరకు ప్రభుత్వం స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది అరికట్టాలని వారు అన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలు కావస్తున్న విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా



ఎక్కడ పడేసిన ఒక్కడినే ఉన్న పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ రాక అనేకమంది విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేయాలి అద్దె భవనాలతో నడుపుతున్న హాస్టల్స్ మరియు గురుకులాల కు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలని వారన్నారు కానీ ఈ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసి ప్రభుత్వ విద్యాసంస్థలను చదువుకుంటున్న విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తుంది తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను విద్యార్థి సంఘ నాయకులను అక్రమంగా అరెస్టులు చేపిస్తుంది ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచనలు మానుకొని విద్యారంగా మీద దృష్టి పెట్టాలని వారు ప్రభుత్వాన్ని తెలియజేశారు ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ల ఫీజు రీయింబర్స్ విడుదల చేయాలని విద్యాశాఖను నియమించాలని విద్య రంగానికి ఎక్కువ శాతం నిధులు కేటాయించాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు ఈ సమస్యలను పరిష్కరించని ఎడల ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు అజయ్ శ్రీకాంత్ ధరణి పాల్గొన్నారు..

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# చర్ల మండల రైతాంగానికి అనుగుణంగా ఎరువులు అందించాలి.రైతు సంఘం డిమాండ్.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోవరి,పత్తి,మిర్చి,మొక్కజొన్న,ఆకు కూరలు కూరగాయలు ఇతర పంటలు సాగుచేసుకుంటున్న రైతులకు ఎరువులు సకాలంలో సరిపడా సరఫరా చేయకపోవడం వల్ల రైతులు నష్టాల బారిన పడే పరిస్థితులు ఏర్పడ్డాయి. అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులకు ఎరువులు అందించకపోవడంలో దిగుబడి సన్నగిల్లి భారీ స్థాయిలో నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడుతుందని. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు ఆంద్రు వామనరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సరిపడా 10 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా చేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 5.32లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసి చేతులు దులుపుకుంది. దీంతో రాష్ట్రంలో ఎరువుల కొరత ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో రైతన్నలు ఆందోళనకు గురవుతున్నారని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మండల రైతంగానికి సరిపడా డిమాండ్ కనుగుణంగా ఎరువులను సకాలంలో సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు అవినీతి పైరవీలు దళారి వ్యవస్థలను అదుపుచేసి ప్రతి రైతుకు ఎరువుల అందించాలని అదేవిధంగా పూర్తి సబ్సిడీతో పురుగుల మందులు వ్యవసాయ పరికరాలు అందించాలని ఏఐకేఎస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా మండల తాసిల్దార్ కార్యాలయ వద్ద వినతి పత్రాలు అందిస్తున్నామని ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ తెలిపారు. అనంతరం వివిధ డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని చర్ల మండల తాసిల్దార్ శ్రీనివాస్ కి అందించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నూప పోతయ్య సహాయ కార్యదర్శులు కోటి ముత్యాలరావు.చల్లా లక్ష్మీనారాయణ.కోడి రెక్కల రాజారావు.నరసింహారావు.మహేష్ రమణ రామారావు సత్యనారాయణ. వీరబాబు.నాగేశ్వరావు.తేజ. వెంకటేశ్వరరావు.బాబురావు.గోపాలకృష్ణ.వసంతు తదితరులు పాల్గొన్నారు.

# -నాటి వామపక్ష పార్టీల పోరాట ఫలితమే నేటి ఉచిత విద్యుత్....




-సీపీఎం,సిపిఐ,సిపిఐఎంఎల్ న్యూడేమోక్రసిపార్టీలు, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 28( ప్రజా గొంతుక ): గత 25 సంవత్సరాల క్రితం వామపక్ష పార్టీలు చేసిన పోరాట ఫలితమే నేడు ప్రజలు అనుభ విస్తున్న ఉచిత విద్యుత్ అని సిపిఎం,సిపిఐ,సిపిఐ ఎంఎల్ న్యూడేమోక్రసి జిల్లా కార్యదర్శులు ఏ.వెంకటస్వామి,బి. ఆంజనే యులు,జమ్మిచేడు కార్తీక్ అన్నారు.విద్యుత్ పోరాటం జరిగి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రంలో నాటి విద్యుత్ పోరాట అమరులకు నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల పెట్టుబడి,శ్రామికుల కష్టార్జితంతో ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించారని అటువంటిది,నాటి ప్రభుత్వము ప్రపంచ బ్యాంకు సంస్కరణల్లో భాగంగా విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నాలుచేసిందనిఅన్నారు.ప్రపంచ బ్యాంకుతో ఒప్పందం ఫలి తంగా నాటి ప్రభుత్వం నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం 15% విద్యుత్ ఛార్జీలు పెంచడానికి ఒప్పందాలు చేసుకు న్నదని, ఆ ఒప్పందానికి జరిగిన వ్యతిరేక పోరాటమే ఈ విద్యుత్ ఉద్యమమని అన్నారు.నాడు 9 కమ్యూనిస్టు పార్టీలు చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునివ్వగా, హైదరాబాదులో బషీర్ బాగ్ వద్ద ప్రభుత్వం అన్యాయంగ కాల్పులు జరిపిందని ఈ కాల్పుల్లో రామ కృష్ణ,విష్ణువర్ధన్ రెడ్డి,బాలస్వామి అమరులయ్యారని తెలిపారు.నాటి అమరుల త్యాగం వల్లే వ్యవసాయ రంగంపై జయతీ గోష్ కమిటీ ఏర్పాటు అయ్యిందని గుర్తు చేశారు. నాటి పోరాటం వల్లనే విద్యుత్ చార్జీల పెంపును ఉప సంహరించుకున్నారని గుర్తు చేశారు.నాడు విద్యుత్ రాష్ట్రాల ఆధీనంలో ఉండేదని,కానీ నేడు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ను తన ఆధీనంలోకి తీసుకొని అంబానీ ఆదానీకం పెనీలకుఅప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారని విమ ర్శించా రు.అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగానికి మోటార్లకు మీటర్లు బిగించాలని రాష్టాలకు ఆదేశాలు జారీ చేసిందని,తన ఆదేశాలు పాటించని రాష్ట్రాలకు రుణాలు ఇవ్వడం లేదని విమర్శించారు.విద్యుత్ మానవుడి జీవితంలో కీలకమైనటువంటిదని విద్యుత్ ను ప్రైవేటీకరిస్తే పెట్రోల్,డీజిల్, ధరలు పెరిగినట్లుగా విద్యుత్ చార్జీలు సైతం నిరంతరం పెరుగుతాయని, సామాజిక న్యాయానికి పాతరేస్తారని, వ్యవ సాయ రంగం కుంటుపడుతుందని దేశ అభివృద్ధి ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.స్వాతంత్రం ప్రారంభంలో ఏ ఒక్క ప్రయివేటు కంపెనీ దేశంలో విద్యుత్ రంగంలో పెట్టుబడులకు ముందుకు రాలేదని కానీ నేడు ప్రజలు సృష్టించిన సంపదను ప్రైవేట్ శక్తులకు అప్పచెబుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలు,ఆస్తుల పరిరక్షణ ద్వారా మాత్రమే అన్ని రకాల చార్జీలకు, ధరలపెరుగుదలకు,దోపిడీ,పీడనకు అడ్డుకట్ట వేయగలమని అన్నారు.నాడు వామపక్ష పార్టీలు చేసిన పోరాటాల వల్లనే నేటి ప్రభుత్వాలు ఉచిత విద్యుత్ ను మరియు వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు.నాటి విద్యుత్ పోరాట స్ఫూర్తితో నేడు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగంలో తీసుకొస్తున్న ప్రైవేటికరణ విధానాలకు వ్యతిరేకంగా,ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై జరిగే ఐక్య పోరాటాలలో ప్రజలు భాగ స్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రంగన్న,గోపాల్ రావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరం జ్యోతి,వి వి.నరసింహ,ఉప్పేర్ నరసింహ, సిపిఎం నాయకులు గట్టు తిమ్మప్ప, సిపిఐ ఎంఎల్ న్యూడేమోక్రసి నాయకులు దానయ్య,ప్రవీణ్, తిమ్మప్ప, వెంకటేష్, కోళ్ల మధు, సిఐటియు నాయకులు బాలకృష్ణ, తిరుపతన్న, మజ్జిగ ఆంజనేయులు, కోళ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు జడ్పీ ఎస్ఎస్ భీమారం విద్యార్థుల ఎంపిక




29 ప్రజా గొంతుక: భీమారం మండల ప్రతినిధి నాంపల్లి చంద్రశేఖర్:ఈనెల 22వ తారీఖున జరిగిన జిల్లాస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలలో పి ఎం శ్రీ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులు ఏం సాహిత్ (హెప్టఅథ్లాన్) 100 మిటర్స్ .80మిటర్స్ హార్డిల్ ,లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, జావలిన్ త్రో లో కే .శ్రీకాంత్ (పెంటత్లాన్ ) 60 మిటర్స్ లాంగజంప్ 80మిటర్స్ హార్డిల్ షాట్ పుట్,600 మిటర్స్ లలోరాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిగాని శ్రీనివాస్ గారు, పాఠశాల పిటి ఈ మారయ్య గారు ఒక ప్రకటనలో తెలియజేశారు. వీరు ఈనెల 30 31 తారీకు లలో మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరఫున పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు అని వారు తెలియజేశారు.

# దౌల్తాబాద్ లో కూలిన ఇండ్లను పరిశీలించిన అధికారులు..



ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు28//గత రెండు మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా హత్నూర మండలం లోని దౌల్తాబాద్ లో కటిక అమృతబాయి ఇల్లు కూలగా .అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిథిలావస్తలో ఉన్న తరగతి గదులు వర్షానికి తడిసి వెనుక భాగం గోడలు కూలిపోవడం జరిగింది.గురువారం హత్నూర తహసీల్దార్ పర్వీన్ షేక్,ఎంపీ డి ఓ శంకర్, డిప్యూటీ తహసీల్దార్ కలసి కూలిన ఇండ్లను పరిశీలించారు.బాధితులతో అధికారులు మాట్లాడుతూ పై అధికారులకు సమాచారం అందజే సితగు న్యాయం జరిగేలా చూస్తామన్నారు.వీరి వెంట బి ఆర్ ఎస్ నాయకులు అమ్రాది జగదీష్, అజ్మత్ అలీ , సర్వేయర్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

# ఆలయ కమిటీ డైరెక్టర్ కు సన్మానం



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు సుల్తానాబాద్ పట్టణంలో ఓదెల శ్రీ మల్లికార్జున దేవాలయ అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా ఇటీవల ఎన్నికైన సామల యమున %-% హరికృష్ణ దంపతులను గురువారం రోజున కాంగ్రెస్ నాయకుడు అజయ్ పడాల ఆత్మీయంగా కలిసి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా అజయ్ పడాల మాట్లాడుతూ,“దేవాలయాలు మన ఆధ్యాత్మిక కేంద్రాలు మాత్రమే కాకుండా, గ్రామ అభివృద్ధికి, ఐక్యతకు ప్రతీకలు. ఈ కమిటీ ద్వారా దేవాలయం అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. ఎల్లప్పుడూ అవసరమైన సహకారం అందించడానికి సిద్ధంగా ఉంటాను” అని తెలిపారు.




# స్మోకింగ్ జోన్ ల పేరుతో యువతభవిష్యత్తు చీకట్లోకి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణ కేంద్రంలో దాదాపు 10 నుండి 20 వరకు కేఫ్, టీ షాపుల్లో ప్రత్యేక రూములు ఏర్పాటు చేసి వాటిని స్మోకింగ్ జోన్ లుగా మార్చారు. ఈ స్థలాల్లో యువత సిగరెట్లకు అలవాటు పడుతూ, సెల్‌ఫోన్లలో ఆన్లైన్ గేమ్‌లకు బానిసలవుతూ భవిష్యత్తు చీకట్లోకి నెట్టబడుతున్నారు.కొన్ని స్మోకింగ్ పాయింట్ల వద్ద డ్రగ్స్ వాడకానికి కూడా తావిస్తున్నట్లు సమాచారం. దీనితో యువత మానసికంగా, శారీరకంగా దెబ్బతింటున్నారు. పట్టణంలో నడుస్తున్న ఈ స్మోకింగ్ పాయింట్లపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటే, భవిష్యత్తు తరాలు రక్షించబడతాయి.

# మంచిర్యాల జిల్లా ఎస్ జి ఓ కార్యాలయం ప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల టౌన్, ఆగస్టు 28:జిల్లాలో స్కౌట్స్ %డ% గైడ్స్ నూతన కార్యాలయాన్ని ఎస్ జి ఓ జిల్లా కమిషనర్ కె.రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవాస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో స్కౌట్స్ %డ% గైడ్స్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రతి పాఠశాలలో యూనిట్లు ఏర్పాటు చేసి ఎక్కువమంది విద్యార్థులను చేర్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఎస్ జి ఓ కమిషనర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,స్కౌట్ మాస్టర్లు, గైడ్ క్యాప్టెన్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు

## వహించాలి డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్‌సేఫ్టీ ఆఫీసర్, మహబూబాబాద్

ప్రజా గొంతుక /కేసముద్రం /ఆగస్టు /28 డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్%డ%సేఫ్టీ ఆఫీసర్ మహబూబాబాద్ కె. హీరాలాల్ గారు కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి అర్పణపల్లి గ్రామంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులతో మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. వ్యవసాయ పొలాల దగ్గర స్టార్టర్ లకు మోటార్ లకు ఎర్తింగ్ చేసుకోవాలని అలాగే ఇంటి దగ్గర కూడా ఎర్తింగ్ చేసుకోవాలని తెలిపారు. దుస్తువులు ఆరవేయడానికి ఐరన్ వైర్ వాడకూడదని చెప్పారు.ఉప్పరపల్లి మరియు అర్పనపల్లి గ్రామంలోనీ రైతులకి ఉన్నటువంటి విద్యుత్ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా ఏఈ కి సూచనలు అందించారు. ఈ వర్షాకాలంలో చెట్లు విరిగి లైన్ ల మీద పడడం లేదా లైన్ తెగి కింద పడిపోయినప్పుడు వెంటనే రైతులు తమ లైన్మెన్ లేదా ఏఈ కి సమాచారం అందించాలని కోరారు.విద్యుత్ ప్రమాదాల సమయం లో విద్యుత్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉపయోగించుకోవాలని తెలిపారు. కేసముద్రం సెక్షన్ లో పనిచేస్తున్న ఇంజనీర్లకు మరియు విద్యుత్ సిబ్బందికి విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో %వీ%. ఐలయ్య %ాణజు, ఖ%.రాజు ఏఈ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు...

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం29 ఆగస్టు2025

# పూడూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు..



మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం పూడూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో బాల్య వివాహాలను నివారించడం, బాల కార్మికులను నిర్మూలించడం, మరియు వివిధ హింసల నుండి పిల్లలను రక్షించడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్ హాజరై మాట్లాడుతూ బాలలందరు శ్వేతా యుత వాతావరణం లో పెరగాలని, చిన్న వయస్సులో పెళ్ళిలు చేయ డం చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే సమస్యలు, నష్టాలు గురించి అవ గాహన కల్పించారు, మరియు బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవి ష్యత్తు నాశనం అవుతుందని అందుకే పిల్లలను బడికి క్రమం తప్పకుండా హాజరు కావాలని అన్నారు. చిన్న వయసు నుండి లక్ష్యం పెట్టుకొని చదవాలని, చదువు ఒక్కటే మన భవిష్యత్తు ను మార్చగలదు అని అన్నారు. బాలల లైంగిక వేధింపుల నిరోధక చట్టం గురించి తెలియజేస్తూ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించేందుకు ఈ చట్టం రూపొందించారని,ఈ చట్టంలో బాలబాలికలకు సమానమైన రక్షణ లభిస్తుంది, ఇటీవల కాలంలో ప్రతి చోట ఎదురవుతున్న సమస్య లైంగిక వేధింపులు, కాబట్టి బాలలు ఎవరి నుంచైనా ఇలాంటి వేధింపులకు గురవుతున్నట్లు తెలిస్తే వెంటనే 100 లేదా 1098కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి అని అన్నారు. సామాజిక మద్యమం వల్ల పిల్లలు చెడు అలవాట్లు కు లోనై అవకాశం ఉన్నది కాబట్టి బాలల అందరూ కూడా కేవలం మంచి విషయాల కోసం మాత్రమే ఫోన్స్ ఉపయింగించుకోవలని తెలిపారు.ఉమెన్ హబ్ కో ఆర్డి నేటర్ జోష్న గారు మా ట్లాడుతూ దేశ భవిష్యత్తు పిల్లల పైన ఆధా రపడి ఉందని, అందుకు బాలల అభివృద్ధి దేశాభివృద్ధి అని పిల్లలు ఆరోగ్య వంతం గా విద్యాతో పాటుగా ఆటలలో రాణించాలని అన్నారు, భేటీ బచావో భేటీ పడవో మరియు మహిళా సాధికారత గురించి వివరించారు.ఈ కార్యక్ర మంలో ఉమెన్ హబ్ కో ఆర్డినేటర్ జోష్న, మరియు సిబ్బంది సరోజ, చైల్డ్ లైన్ సిబ్బంది నవీన్, ఇంచార్జ్ హెడ్ మాస్టర్ జయ ప్రకాష్, మరి యు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .



# బోడుప్పల్ రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్తంభాల మార్పు సహకరించాలిమాజీమేయర్అజయ్

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనుల నేపథ్యంలో విద్యుత్ స్తంభాల మార్పు అంశంపై చర్యలు తీసుకోవాలననీ టీజీఎస్ పీడీసీఎల్ ముషార్రఫ్ అలీని బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మింట్ కాంపౌండ్‌లోని కార్యాలయంలో కలసి విజ్ఞప్తి చేశారు. సీఎండీ ముషార్రఫ్ అలీ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చోట స్తంభాల పునర్వ్యవస్థీకరణకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ చర్యల ద్వారా రాబోయే రోజుల్లో బోడుప్పల్ నివాసులకు ప్రయాణ సౌకర్యం పెరగడం, ట్రాఫిక్ సమస్యలు తగ్గడం జరుగుతుందని మాజీ మేయర్ అజయ్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.సీఎండీని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# మానవత్వం చాటుకున్న ఎస్డిఆర్ఎఫ్ బృందం

జిల్లా కలెక్టర్ గారి ప్రత్యేక చొరవతో పురిటి నొప్పులతో బాధపడుతున్న నిండు గర్భిణీని వాగు దాటించి ఆస్పత్రికి తరలించిన విపత్తు సహాయక బృందంప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 28 )హవేలీ ఘన్పూర్ మండలం వాడి గ్రామం నుండి పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తక్షణ చర్యలో భాగంగా బూరుగుపల్లి గ్రామం నుండి ఎస్డిఆర్ఎఫ్ బృందం సహాయంతో మెదక్ మాతా శిశు సంరక్షణ కేంద్రం కు ఆసుపత్రికి తరలించారు. వెంటనే వైద్యులతో మాట్లాడి వైద్య చికిత్సలు అందించాలన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజలను రక్షించేందుకు ఎస్డిఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉంటుందన్నారు. జిల్లాలో వరద సహాయక చర్యల్లో సేవలు అభినందనీయమన్నారు.

# లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు సహాయక చర్యలను చేపట్టాలి





వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 28 ) గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షాల వల్ల రామాయంపేట జలదిగ్బంధంలో చిక్కుకుందన్నారు . గత రెండు రోజుల నుండి భారీ వర్షాలలో చిక్కుకున్న 60 మందిని జిల్లా డిజాస్టర్ యంత్రాంగం ,రెవిన్యూ , పోలీసులు , వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కాపాడారన్నారు . ఇద్దరూ వ్యక్తులు గల్లంతయ్యారన్నారు . వరదల్లో కొట్టుకుపోయిన ఒకరి మృతదేహం లభించిందని మంత్రి వెల్లడించారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు . జిల్లా కు చెందిన ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను కాపాడే పనిలో నిమగ్నమై ఉన్నారన్నారు. వరద ప్రాంతాల్లో, లోతట్టు ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో మంత్రి టెలిఫోన్లో సమీక్షించారు. గత 50 ఏళ్ల లో ఇంతటి భారీ వర్షాలను చూడలేదని స్థానిక ప్రజలు మంత్రికి తెలిపారు. మెదక్ జిల్లాలోని రామాయంపేట లోని కామారెడ్డి రోడ్ లో ఉన్న బీసీ కాలనీ నీటి మునిగిన ఇండ్లను వరదని ఉధృత్తిని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరిశీలించారు. రామాయంపేటలోని వరద ప్రభావిత ప్రాంతాలను లోతట్టు ప్రాంతాలను మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు గారితో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి నిత్యవసర వస్తువులను భోజనాలను బట్టలను బెడ్ షీట్లను అందజేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. నిజాం పేట మల్క చెరువు , కోనాపూర్ , నందిగామ రోడ్డు లో దెబ్బ తిన్న బ్రిడ్జి , సాయి చెరువు అలుగు లను క్షేత్ర స్థాయిలో మంత్రి దామోదర్ రాజనర్సింహా పరిశీలించారు.వచ్చే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలు రెవిన్యూ ,పోలీస్ ,డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బందికి సహకరించాలని మంత్రి ప్రజలకు సూచించారు. భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు సురక్షితమైన ప్రదేశాలలో ఉండాలని సూచించారు. దెబ్బతిన్న ఇండ్లు , పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లు పరిశీలించారు. ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు జననష్టం జరగకుండా నష్ట నివారణ చర్యలను చేపడుతున్నామన్నారు .దెబ్బతిన్న రోడ్లను త్వరలో పునరుద్ధరిస్తామన్నారు. పంట నష్టం .ఆస్తి నష్టం అంశాలను రెవిన్యూ యత్రాంగం అంచనా లు రూపొందిస్తున్నారన్నారు . గత 50 ఏళ్ల చరిత్రలో ఇంతటి వర్షం కురవలేదన్నారు . రామాయంపేట , కామారెడ్డి, మెదక్ లలోని కొన్ని మండలాలలో, ప్రాంతాలలో సుమారు 200 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదయింద అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని మంత్రి వెల్లడించారు. ప్రజలకు పూర్తి అండగా ప్రభుత్వ యంత్రాంగం ఉందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు , రాష్ట్ర , జిల్లాస్థాయి అధికారులు నిరంతరం సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా .



# పడకేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ, గట్టుప్పల్): గట్టుప్పల మండలం అంతంపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై వరి నాట్లు వేసి నిరసన తెలపటం జరిగినది.అంతపేట రహదారులు వర్షాలకు దెబ్బతిని గుంతలమయంగా మారాయి. నీళ్లు నిలబడి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని, మురుగు నీరు వెళ్ళటానికి డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల దోమల బెడద ఎక్కువగా ఉండి రోగాల బారిన పడుతున్నారు కాబట్టి నీరు నిలవకుండా చేసి రోడ్డు బాగు చేయాలని, అధికారులు స్పందించాలని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు అంతంపేట గ్రామంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. యుద్ధ ప్రాతిపదికన అంతంపేట టు గట్టుప్పల్ రోడ్డు అంతంపేట నుండి శివన్నగూడం రోడ్డు బాగు చేయాలని, ప్రజలు ప్రమాద బారిన పడకుండా , సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చేయాల్సిందిగా భారతీయ జనతా పార్టీ గట్టుప్పల మండలం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరగగా మండల అధ్యక్షులు రావుల యల్లప్ప,చిలివేరు దుర్గయ్య,మండల ఉపాధ్యక్షులు జంపాల సుధాకర్ ,కంపే దుర్గయ్య, ప్రధాన కార్యదర్శిలు ఇడం రాజు,నాగులగాని శ్రీనివాసులు,కిసాన్ మోర్చ అధ్యక్షులు వీరమల్ల రాజు , పగిళ్ళ బిక్షం, మధగని బిక్షం,మదగాని రాజు,అవురోజు నరసింహ, జంపాల లింగయ్య, బెలిజా శంకర్ దాసరి యాదయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




వెంకటాపురం ఆగస్టు 28 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ :ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో గురువారం ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మండల తహశీల్దారు వినతిపత్రం సమర్పించారు. షెడ్యూల్డ్ ప్రాంతాల చట్టాలను కాపాడాలని, అవి అమలులో ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారని పరిషత్ జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ – భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1) ప్రకారం ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసులకు ప్రత్యేక హక్కులు కల్పించబడి నప్పటికీ వాటిని విస్మరించారని అన్నారు. ఆదివాసులు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు అసైన్మెంట్ పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. వెంకటాపురం మండలంలోని అంకన్నగూడెం, వీరభద్రవరం, సూరవీడు, నూగూరు, మరికాల, బోదాపురం తదితర గ్రామాల్లో ప్రభుత్వ భూములు ధరణి పేరుతో వలస గిరిజనేతరులకు అక్రమంగా పట్టాలు జారీ అయ్యాయని, అందుకు సర్వేరు రిపోర్టులే కారణమని మండిపడ్డారు. 1970 తర్వాత గిరిజనేతరులు పొందిన అక్రమ పట్టా పాస్పుస్తకాలపై సమగ్ర విచారణ జరిపి, భూభారతి (ఆర్.ఓ.ఆర్) చట్టం-2025 ప్రకారం ఎల్.టి.ఆర్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరిషత్ మండల ఉపాధ్యక్షుడు తాటి రాంబాబు, కార్యదర్శి కుర్సం శంకర్, బొగ్గుల రాజ్కుమార్, తాటి నాగరాజ్, పూనెం అర్జున్, సోడి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ నారాయణ గురు యువతరానికి మార్గదర్శి.. తుంగతుర్తి రవి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి పిర్జాదిగూడ మునిసిపల్ కార్పోరేషన్ ప్రజా సంక్షేమ సంఘం, గురు ధర్మ ప్రచారణ సభ, తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలోఉదయం 10 గంటలకు మేడిపల్లి కమాన్, ప్రజా సంక్షేమ సంఘం ప్రాంగణంలో విశ్వ గురు, సామాజిక తత్వవేత్త శ్రీ నారాయణ గురు 171 వ జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా పీర్జాది గూడ మునిసిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ తుంగతుర్తి రవి, మేడిపల్లి మాజీ సర్పంచ్ శ్రీ కూతాడి నరశింహా, శ్రీ నాదం గౌడ్, పన్నాల శ్రీనివాస రెడ్డి, శ్రీ జైపాల్ రెడ్డి , శ్రీమతి శారద జ్యోతి ప్రజ్వలన చేసారు. అధ్యక్షులు శ్రీ తూళ్ళ బిక్షపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి ఈద చెన్నయ్య, ఉపాధ్యక్షుడు శ్రీ దొడ్ల భాస్కర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీ మేడబోయిన బాల నరశింహా ముదిరాజ్, కోశాధికారి శ్రీ ఉడుతల బాల కృష్ణ గౌడ్, కార్య వర్గ సభ్యులు శ్రీ దేవి సింగ్ నాయక్, పుట్టపాక కుమార్ గౌడ్, క్యల్లేం అశోక్ కుమార్ గౌడ్ సంతోష్ గౌడ్, చేరుకు శివానంద్, పల్లె శరత్, వక్తలు మొహమ్మద్ వహీద్, అఅధ్యక్షులు కుల నిర్మూలనా సంఘం, రాజేశ్ నాయక్, బహుజన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ శ్రీ నారాయణ మనందరికీ ఆదర్శమని ఆయనను ఆదర్శంగా తీసుకొని మన జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. అలాగే మానవులందరూ ఒకే జాతి అని, ఒకే మతం, ఒకే దైవం అని శ్రీ నారాయణ గురు అన్నారని, చెప్పారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపుతథ్యం

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని రాంనగర్ గ్రామానికి చెందిన రమేష్ ని మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కరణం ప్రహ్లాద్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ పార్టీకి యువ నాయకులు అవసరం అని వాళ్ళు పార్టీలోకి వచ్చి స్థానికంగా పార్టీని బలోపేతం చేసి, సర్పంచ్,ఎంపీటీసీ లుగా పోటీ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిల్లయ్య, జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్ రాంరెడ్డి, చంద్రలింగం,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పోమాల నరేశ్, పెరుమల వెంకటేష్,బీజేవైఎం పరిగి అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్,బీజేపీ మండల ఉపాధ్యాక్షులు కొండా అంజి,ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్, గిరిజన మోర్చా అధ్యక్షులు మహేష్,యువ నాయకులు ప్రశాంత్,నరేష్,బూత్ అధ్యక్షులు నరేష్,సంతోష్,శ్రీను,భీమయ్య తదితరులు పాల్గొన్నారు.




### బషీర్‌బాగ్ పోరాట స్ఫూర్తితో భవిష్యత్ పోరాటాలు

## సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 28 /కొత్తగూడెం: బషీర్‌బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల త్యాగాలను వృథా కానీయకుండా, వారి స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా స్పష్టం చేశారు. 'బషీర్‌బాగ్ డే' సందర్భంగా సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెం సీపీఐ కార్యాలయం 'శేషగిరి భవన్'లో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ, పాతికేళ్ల క్రితం పేద, మధ్యతరగతి వర్గాలపై భారం మోపిన విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేపట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమం చారిత్రాత్మకమని అన్నారు. ఆ పోరాటంలో అప్పటి ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డిలు అమరులయ్యారని గుర్తు చేసుకున్నారు. కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెడతారని, బషీర్‌బాగ్ పోరాటం ఈ విషయాన్ని నిరూపించిందని ఆయన అన్నారు.విద్యుత్ అమరవీరుల త్యాగం, నాటి పోరాట ఫలితంగానే ఉచిత విద్యుత్ పథకానికి అంకురార్పణ జరిగిందని సాబీర్ పాషా తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలకులపై తిరగబడాలని, ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి ఎస్.కె. షాహీన్, పట్టణ నాయకులు గుత్తుల శ్రీనివాస్, ప్రజానాట్య మండలి నాయకులు జోగా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి లో వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు పర్యటన.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాల కారణంగా ఏర్పడిన అత్యవసర పరిస్థితులు మరియు ఆరోగ్య శాఖ సంసిద్ధత ఏర్పాట్లను సమీక్షించడానికి ఈ రోజు రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డా.రవీందర్ నాయక్ మరియు తెలంగాణా వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా.అజయ్ కుమార్ కామారెడ్డి లో పర్యటించారు.. ఇట్టి పర్యటన లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో గల అత్యవసర వైద్య సేవల సదుపాయాల గురించి ఆరా తీశారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి మరియు ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని సూచించారు.గౌరవ ఆరోగ్య శాఖ మంత్రి వర్యుల ఆదేశాల మేరకు ప్రతి మండల స్థాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో గ్రామాల వారీగా ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాలు ప్రతి రోజు నిర్వహించాలి మరియు ఇట్టి ఆరోగ్య శిబిరాల నివేదికలు రోజు వారీగా ఉన్నతాధికారులకు సమర్పించాలని సూచించారు.హౌసింగ్ బోర్డు కాలనీ , సత్య గార్డెన్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం లో ఆరోగ్య శాఖ తరపున ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవునిపల్లి ని సందర్శించి పరిశీలించి మందుల కొరత ఇతర మౌలిక అవసరాల కొరత లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.కామారెడ్డి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అని ఆదేశించారు.అధిక వర్షాల వల్ల ఏర్పడే సమస్యల వలన జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ తరపున ఏర్పాటు చేసిన అత్యవసర సేవలు , ఇతర ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ పర్యటనలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శకాధికారి డా.చంద్రశేఖర్ , ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.డి.ఎం.హెచ్.ఓ.కామారెడ్డిజి

## పోరాటాలకు సిద్ధం కావాలి: అన్నవరపు కనకయ్య



ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 28 / భద్రాద్రి కొత్తగూడెం: విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా భవిష్యత్తు పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. విద్యుత్ పోరాట అమరవీరుల వర్ధంతి సందర్భంగా కొత్తగూడెంలోని మంచికంటి భవన్‌లో జరిగిన సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షత వహించారు.గత పోరాటాన్ని గుర్తు చేసుకున్న కనకయ్యసభ ప్రారంభంలో అమరవీరుల చిత్రపటాలకు . అనంతరం కనకయ్య మాట్లాడుతూ, సరిగ్గా 25 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచ బ్యాంకు విధానాలను అమలు చేస్తూ విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. దీనికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో మూడు నెలల పాటు పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయని తెలిపారు."చలో అసెంబ్లీ" కార్యక్రమం సందర్భంగా వేలాది మంది ప్రజలు హైదరాబాద్ చేరుకోగా, చంద్రబాబు ప్రభుత్వం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ప్రజలపై కాల్పులు జరిపిందని, ఆ కాల్పుల్లో రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామి ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ అమరవీరుల త్యాగ ఫలితంగానే చంద్రబాబు ప్రభుత్వం వెనక్కి తగ్గిందని, ఆనాటి నుండి నేటి వరకు ఏ ప్రభుత్వం కూడా విద్యుత్ చార్జీలను పెంచడానికి సాహసం చేయలేదని తెలిపారు. ప్రజా పోరాటానికి ఎంతటి శక్తి ఉంటుందో ఈ ఘటన నిరూపించిందని ఆయన అన్నారు.ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ విధానాలపై హెచ్చరికప్రస్తుతం కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కూడా నూతన విద్యుత్ సంస్కరణల చట్టం తీసుకొచ్చి ప్రజలపై భారాలు మోపడానికి సిద్ధమవుతోందని కనకయ్య హెచ్చరించారు. ఈ కుట్రలను విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ప్రజలందరూ ఐక్యంగా తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, నాయకులు కాళంగి హరికృష్ణ, నాగకృష్ణ, వై. వెంకటేశ్వరరావు, జలాల్, సతీష్, సలీం, విజయ్, మోహన్ సింగ్, నసూర్, సంధ్య, రుహీనా తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కేపీ వాహనం ధ్వంసం కేసులో వీడిన మిస్టరీ

షాద్‌నగర్ సీఐ విజయ్‌కుమార్ వెల్లడింపు షాద్‌నగర్. ఆగస్టు 29(ప్రజా గొంతుక)సీనియర్ జర్నలిస్టు, టిడబ్ల్యూజేఎఫ్ నేత ఎం.డి ఖాజా పాషా (కేపీ) తార్ వాహనం ధ్వంసం కేసులో మిస్టరీ వీడింది. గత వారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వాహన అద్దాలను ధ్వంసం చేసిన ఘటన స్థానికంగా పెద్ద సంచలనం రేపింది. జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, సామాజిక వేత్తలు ఈ దాడిని తీవ్రంగా ఖండించారు.ఈ నేపథ్యంలో షాద్‌నగర్ సీఐ విజయ్‌కుమార్ సిబ్బందితో కలిసి ముమ్మర దర్యాప్తు చేపట్టారు. రైతు కాలనీలో పలువురిని విచారించిన అనంతరం, అదే కాలనీకి చెందిన ఎం.డి ఖలీల్ ప్రధాన నిందితుడని తేల్చారు.సాంకేతిక




ఆధారాలు, సీసీ కెమెరా ఫుటేజ్ పరిశీలన ఆధారంగా ఖలీల్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ మీడియాకు తెలిపారు.ఇదిలా ఉండగా గతంలో జర్నలిస్టు కేపీపై ఖలీల్ పెట్టిన కేసులు కోర్టులో కొట్టివేయబడ్డాయి. ఇటీవలి కాలంలో కాలనీలో కేపీ, కొందరి మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడం గమనించిన ఖలీల్ ు "ఈ నేరం కేపీపైనే మోపబడుతుందని" ఉద్దేశ్యపూర్వకంగా వాహనాన్ని ధ్వంసం చేశాడని విచారణలో బయటపడింది.అయితే ఈ వ్యవహారంలో మరికొందరి హస్తం కూడా ఉండవచ్చని, ఆ దిశగా దర్యాప్తు కొనసాగుతోందని సీఐ స్పష్టం చేశారు.మీడియాతో మాట్లాడిన జర్నలిస్టు కేపీ మాట్లాడుతూ ు "గతంలో కొందరి ప్రోత్సాహంతో నా మీద తప్పుడు కేసులు నమోదు చేశారు. ఇప్పుడు అదే శక్తులు వాహనం ధ్వంసానికి ప్రేరేపించాయి" అని అనుమానం వ్యక్తం చేశారు.జర్నలిస్టుల సంఘాలు ఈ ఘటనను ఖండిస్తూ, ప్రధాన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ముంపు ప్రాంతాలలో పర్యటించిన సీఎం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 28: మెదక్ జిల్లా. శివంపేట మండలం, పెద్ద గొట్టుముక్కల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిని నాగరాజ్ యాదవ్ పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ వర్షాల వల్ల ముంపు జిల్లాల ప్రాంతాలలో పర్యటించి పంట నష్టపోయిన రైతులకు, నివాసాలు కోల్పోయిన ప్రజలకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా కల్పించడం జరిగిందని



కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజాసంక్షేమ పార్టీ అని మరోసారి రుజువవందని హర్షం వ్యక్తం చేసిన నాగరాజు యాదవ్. కొండగట్టు ప్రమాదం జరిగినప్పుడు మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు కనీసం ప్రమాద స్థలానికి చేరుకోకపోవడం బాధాకరం, అన్నిత్యం ప్రజా సేవలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు బిజెపి,బిఆర్ఎస్ పార్టీలకు లేదని అన్నారు. మండల ప్రజలు భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండండి అని బోయిని నాగరాజు యాదవ్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




## శంషాబాద్ ఎయిర్పోర్టులో చికిత కు ఘన స్వాగతం పలికిన ప్రముఖులు



ప్రజా గొంతుక న్యూస్/ఎలిగేడు కెనడాలోని విన్నిపెగ్‌లో జరిగిన టోర్నమెంట్‌లో ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్‌షిప్స్‌లో ఇండియా తరఫున చరిత్ర సృష్టించిన తెలంగాణ ముద్దుబిడ్డ చికిత.అభినందించిన క్రీడ శాఖా మంత్రి వాకిటి శ్రీహరి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి...పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన చికిత తానిపర్తి.ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్‌షిప్స్‌లో అండర్-21 మహిళల విభాగంలో స్వర్ణ పతకం సాధించిన చికిత...విశ్వవేదికలపైనే దేశ పతాకాన్ని రెపరెపలాడిస్తున్న చికిత కు ఘన స్వాగతం పలికిన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్.శంషాబాద్ ఎయిర్ పోర్టు వద్ద పెద్ద ఎత్తున స్వాగతం పలికిన క్రీడాకారులు.

## భారీ వర్షాల దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. "బిజెపి మండల నాయకుడు మేక సుధర్మ".

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:28:: మద్దూరు న్యూస్::రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, బిజెపి పార్టీ మద్దూరు మండల నాయకుడు మేక సుధర్మ సూచించారు. గురువారం నాడు వారు మాట్లాడుతు, మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ ఇచ్చిన సమాచారం మేరకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. వర్షాల కారణంగా రోడ్లు మునిగిపోవడం, మురుగునీరు



ఉప్పొంగడం, వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దన్నారు. వ్యవసాయ పనులకు వెళ్తున్న రైతులు బావుల దగ్గరకి వెళ్లేటప్పుడు వైర్లను గాని, స్టార్టర్ పెట్టెలను గాని ఎవరు ముట్టుకోవద్దన్నారు, మరియు చేపలు పట్టడం, పశువులు, గొర్రెలను మేపేందుకు తీసుకుని పోవద్దని సూచించారు. అలాగే పాత ఇండ్లలో, కూలిపోయే ఇండ్లలో ఉంటే ఆ ఇండ్లను ఖాళీ చేసి సురక్షితమైన ప్రదేశాలలో ఉండాలన్నారు. మరీ ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల వారి తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా గణేష్ మండపాల దగ్గర జాగ్రత్తగా ఉండాలని,విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడి, గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత జాగ్రత్తలు పాటించడం చాలా ముఖ్యమని తెలియజేశారు. అన్నిటికన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకుంటారని ఆశిస్తూ మండల ప్రజలకు విజ్ఞప్తి చేచారు.ఖ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# విద్యుత్ అమరవీరుల స్ఫూర్తి తో ఉద్యమాలు నిర్వహించాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్యప్రజా గొంతుక ఆగస్టు 28 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి ములకలపల్లి:బాషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల ఉద్యమ స్ఫూర్తి తో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు.గురువారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన బాషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల వర్ధంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.విద్యుత్ సంస్కరణలకు,ప్రపంచ బ్యాంకు విధానాలకు వ్యతిరేకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2000 సంవత్సరంలో బాషీర్ బాగ్ విద్యుత్ పోరాటం లో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం బాష్ప వాయువు,నీటి ఫిరంగులు,తూపాకీ తూటాలకు సత్తెనపల్లి రామకృష్ణ,విష్ణు వర్ధన్ రెడ్డి,బాలస్వామి అమరులయినారు ఆనాటి పోరాటం దేశ చరిత్రలోనే గొప్ప పోరాటంగా నిలిచిందని ఈ ఉద్యమంతో రాష్ట్రంలో ప్రభుత్వమే మారిపోయిందని,పాలకవర్గాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించిన ప్రతిసారి సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు పోరాటాలు జరుగుతుంటాయని అన్నారు.ఈ పోరాటం తర్వాత ప్రజలపై భారాలు వేయటానికి ప్రభుత్వాలు వెనకంజ వేశాయని ఈ పోరాట స్ఫూర్తితో మరిన్ని ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,గోగ్గల ఆదినారాయణ,గౌరీ నాగేశ్వరరావు,నిమ్మల మధు,ఉకంటి రవికుమార్,అమల,రామ్మూర్తి,లక్ష్మీ నరసయ్య,ప్రసాదు,దేవేందర్,శ్రీరాములు,రాఘవయ్య,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్య లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతాం: కెఎల్ఆర్

నెల రోజుల్లో సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫర్మర్లు, లైన్ల మార్పులు చేస్తాంమంత్రి భట్టితో రూ.11కోట్ల ఆధునీకరణ పనులకు శ్రీకారం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో ఓల్టేజ్ తో ట్రిప్ కావటం, ట్రాన్స్ ఫర్మర్లు, సబ్ స్టేషన్లు లేక పల్లెలు, రైతులు విద్యుత్ సమస్యతో..బాధపడుతున్నారని కాంగ్రెస్ నేతలు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి తెచ్చారు.కరెంట్ సమస్యపై స్పందించిన మాజీఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కేఎల్ఆర్... వెంటనే విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు.సీఎండీ, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి టెండర్ల ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని కిచ్చెన్న కోరారు. మహేశ్వరం నియోజకవర్గంలో రూ.11 కోట్ల బడ్జెట్ ప్రతిపాదనలను విద్యుత్ శాఖ ముందు ఉంచారు.డీఈ, ఎస్ఈ, ఏఈల నుంచి పూర్తి వివరాలను తెలుసుకున్న లక్ష్మారెడ్డి... డిప్యూటీ సీఎం భట్టి తో ప్రజాభవన్ లో భేటీ అయ్యారు.విద్యుత్ శాఖ మంజూరు చేసే నూతన సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫర్మర్లు, కొత్త లైన్ల శంకుస్థాపనలకు రావాలని విక్రమార్క గారిని కిచ్చెన్నగారు ఆహ్వానించారు.

# గణపయ్య నీకు ఎవరు సాటిరారయ్య



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి హయత్ నగర్ లో చూసిన దృశ్యం రూపాయి రూపాయి జమ చేసి చిన్న బొజ్జ గణపయ్యను తీసుకొని వెళ్తూ అతడి గణపయ్య ముఖాన్ని తన అంగితో కప్పాడు వెనకాల ఉన్నవాడు మధ్యలో ఉన్నవాడు ఎలా మురిసిపోతున్నాడో చూడండి.అతడి గణపయ్య కోసం చొక్కా లేకుండా ఉండగలిగాడు. ఆయన కంటే చొక్కా ఒక లెక్క అనుకున్నాడు. ఏమో ఈ ఆనందాన్ని ఎన్ని కోట్లు పెట్టినా కొనగలం ఈరోజుల్లో ఫ్యాషన్ అని విప్పుకొని తిరిగే వాళ్లు చూసి నేర్చుకోండి

# గంగమ్మకు పూజలు చేసిన.. తహసీల్దార్ పర్వీన్ షేక్



ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు28//గత రెండు మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కు హత్నూర మండలంలోని కాసాల గ్రామ పెద్దచెరువు అలుగు పారడంతో స్థానికులు,యువకులు,పెద్దలు చెరువును చూడడానికి ఆసక్తి చూపుతున్నారు.సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తహసీల్దార్ పర్వీన్ షేక్,ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న గురువారం పెద్దచెరువు అలుగు వద్ద కొబ్బరి కాయలు కొట్టి గంగమ్మకు పూజలు చేయించారు .అనంతరం తహసీల్దార్ పర్వీన్ షేక్ గ్రామస్తులు ,యువకులకు, తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువు నిండి అలుగు పారుతునందున ఎవరు కూడా చెరువు వద్ద కు రావద్దని సూచించారు. ఒక వేళ చెరువు వద్ద కు వెళితే ప్రమాదాలు జరిగే ఆస్కారముందని వారు హెచ్చరించారు.కావున ఎవరు కూడా చెరువు వద్ద కు రావద్దని సూచించారు.వీరివెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కోటంల వెంకటేష్,నాయకులు కటిక దేవేందర్,వెంకటేశం గుప్త, కోర ప్రభు కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# మండల ప్రజలకు అండగా ఆవుల సత్యం

గొల్లపల్లి మండలం ఆగస్టు 28 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్



గొల్లపల్లి మండలం లో నల్లగుట్ట కాలువ దగ్గర వర్షపు నీరు అధికంగా చేరి వాహనాదారులకు మరియు గ్రామ ప్రజలుకు రావడం పోవడం తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం వెంటనే జేసీబీ ని తెప్పించి అక్కడ ఉన్న సమస్య ను వెంటనే పరిష్కారి%శీ%చారు ఈ విషయం తెలుసుకున్న ప్రజలు ఆవుల సత్యం ను అభినందించారు ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ వైస్ చెర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి కోమల్ల జలందర్. సామల విరస్వామి, చెవులమాద్ది సంతోష్, కన్ను, రవి.తదితరులు పాల్గొన్నారు

# పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా



ననాజ్ పూర్ గ్రామంలో రేపు ఘనంగా నిర్వహణశంషాబాద్, ఆగస్టు 29(ప్రజా గొంతుక) శంషాబాద్ మండలంలోని ననాజ్ పూర్ గ్రామంలో బహుజన విప్లవ వీరుడు, గోల్కొండ సింహం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం రేపు (29వ తేదీ, శుక్రవారం) ఉదయం 10.30 గంటలకు అంగరంగ వైభవంగా జరగనుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ హాజరై విగ్రహ ఆవిష్కరణ చేయనున్నారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి, మాజీ వైస్ ఎంపీపీ, ఫాక్స్ చైర్మన్‌లు, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు, మీడియా మిత్రులు, పత్రికా సోదరులు, పోలీస్ బృందం, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నారు."సమయపాలన పాటిస్తూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయండి" అని పార్టీ నాయకులు, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, నరసింహ సాయి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, కె. చంద్రారెడ్డి, నీళ్ల శ్రీధర్ గౌడ్ సహా సీనియర్ నేతలు పిలుపునిచ్చారు.



# గణపతి పండుగ సందర్భంగా పద్మశాలి సంఘం యజ్ఞోపవితాలు, కండువాలు సమర్పణ

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బాలాపూర్ మండల కేంద్రంలో...గణపతి పండుగ సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం అధ్యక్షులు మసున రవికుమార్,మహేశ్వరం మండలం శ్రీరామ్ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారికి 21 అడుగుల యజ్ఞోపవితం,కండువా సమర్పించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు జడ్పాటి ఆంజనేయులు,రమేష్ కటకం,శ్రీహరి,సాక నారాయణ,గుర్రం శ్రీనివాస్,చెట్లపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.అలాగే మార్కండేయ పద్మశాలి సంఘం నుండి భీమనపల్లి వెంకటేష్,కంది బిక్షపతి,అంకం జగన్,పున్న వంశీ,కిట్టు తదితరులు హాజరయ్యారు.తరువాత, మన తెలంగాణ ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ స్వామివారికి 51 అడుగుల యజ్ఞోపవితం,కండువా సమర్పించడంతో పాటు,బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి మరియు కమిటీ సభ్యులకు ఈ కానుకను అందజేశారు.

# గణనాథడు పూజలో పాల్గొన్న...



సద్దలోని పల్లి గ్రామ ప్రజలు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 ( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోని పల్లి గ్రామంలో నేడు గణనాథుని పూజ సంప్రదాయకంగా.. పూలు పండ్లు కొబ్బరి టెంకాయలతో స్వామి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో అర్చకులు పాండు స్వామి,కుమ్మరి తిమ్మప్ప, దరఖాస్ కుసులన్న, దాసరి కృష్ణయ్య,మేకల రామకృష్ణ,బంద్రోతూ కృష్ణయ్య,ఎల్లప్ప లవన్న,బెల్లం రవి, గౌళ్ళ రఘుపతులు, డీలర్ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# మహేశ్వరం హెడ్ క్వార్టర్ ని మార్చడానికి ప్రయత్నిస్తున్న ప్రభుత్వం.. కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్




మహేశ్వరం హెడ్ క్వార్టర్ నుండి ఏ ఒక్క గవర్నమెంట్ ఆఫీసును తీసుకెళ్లనివ్వం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్.. (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో చంద్రయ్య ముదిరాజ్ మాట్లాడుతూ :- మహేశ్వరం నియోజక వర్గం కేంద్రంలో సబ్ రిజిస్టర్ ఆఫీస్ గత 30 సంవత్సరాల నుండి నడుస్తుంది.. అట్టి ఆఫీసును కొంతమంది సొంత ప్రయోజనాల కోసం మహేశ్వరం హెడ్ క్వార్టర్ నుండి మార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిసి ఎట్టి పరిస్థితుల్లో కూడా సబ్ రిజిస్టర్ ఆఫీస్ మహేశ్వరం హెడ్ క్వార్టర్ లోనే ఉండాలి..మంఖాలలో వేద్దాం అనుకోవడం కరెక్ట్ కాదు అందరు కూడా పార్టీలకతీతంగా సబ్ రిజిస్టర్ ఆఫీస్ ను హెడ్ క్వార్టర్ లోనే కొనసాగించడానికి సహకరించాలని తెలియజేస్తున్నాను... గత ప్రభుత్వ ఆయాయంలో మహేశ్వరం శాసన సభ్యురాలు మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి కృషితో సిరిగిరిపురం రెవిన్యూ పరిధిలోని 113 సర్వే నంబర్ లో 1-10 గుంటలు సబ్ రిజిస్టర్ ఆఫీస్ కు కేటాయించడం జరిగిందడానికి నిదర్శనం ఇక్కడ రెవెన్యూ అధికారులు స్థాపించిన బోర్డు నిదర్శనం దానికి సంబంధించిన ప్రొసీడింగ్ కూడా ఉంది.. ఇదంతా దృష్టిలో ఉంచుకొని పాలకులు గానీ అధికారులు గానీ ఆల్ పార్టీ లీడర్స్ గానీ సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఇక్కడే నిర్మించడానికి సహకరించాలని ఎట్టి పరిస్థితుల్లో కూడా మంఖాల్ కు తరలిస్తే ఊరుకునేది లేదు.. మహేశ్వరం హెడ్ క్వార్టర్ నుండి ఒక్కొక్కటిగా ఆఫీసులను తరలించి హెడ్ క్వార్టర్ కు ఉనికి లేకుండా చేసే పని జరుగుతుంది అది ఒప్పుకొనే ప్రసక్తే లేదు ఎట్టి పరిస్థితుల్లో హెడ్ క్వార్టర్ లో అన్ని ఆఫీసులో ఉండాల్సిందే అందుకు అందరు కూడా సహకరించాల్సిందే ఈ విషయంలో అధికారులు గానీ పొలిటికల్ లీడర్స్ గానీ ఎట్టి పరిస్థితుల్లో సహకరించాల్సిందే సహకరించకపోతే న్యాయబద్ధంగా ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాము.. అలాగే ప్రభుత్వానికి సలహా సూచన మా డిమాండ్ కూడా.. సహకరించని యెడల న్యాయస్థానాలు, చట్టాలు ఉన్నాయి వాటన్నింటినీ ఉపయోగించుకుంటాం ఏ ఒక్క ఆఫీసును కూడా మహేశ్వరం హెడ్ క్వార్టర్ నుంచి తీసుకెళ్లనివ్వం... ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునగపాటి నవీన్, పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ , గ్రామ శాఖ అధ్యక్షులు దిడ్డు కృష్ణ యాదవ్, ఎం.ఏ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు..



# గొల్లపల్లి మండల కేంద్రంలో పిడుగు పాటుతో ఆస్థి నష్టం

గొల్లపల్లి మండలం ఆగస్టు 28 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్గొల్లపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున సాయంత్రం 4 గంటలకు సిరికొండ శ్రీనివాస్ తండ్రి లక్ష్మిరాజం గారి యొక్క ఇంటి పైన పిడుగు వేయడం వలన ఇంటి గోడలు పగలడం జరిగింది ఇంట్లో కరెంట్ వైరింగ్ పూర్తిగా కాలిపోయింది ఫ్రిడ్జ్, టీవీ, ఫ్యాన్లు, కరెంట్ సంబందించిన అన్ని వస్తువులు కాలిపోవడం జరిగింది కావున అధికారులు స్పందించి ప్రభుత్వం నుండి సహాయం అందే విదంగా సహకరించాలని బాధిత కుటుంబ సభ్యులు కోరడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## జేబీ ఇన్ఫ్రా ప్రధాన కార్యాలయంలో వినాయక చవితి ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- పెద్ద అంబర్‌పేట్ లోని జేబీ ఇన్ఫ్రా గ్రూప్ ప్రధాన కార్యాలయంలో నవరాత్రి ఉత్సవాల భాగంగా గురువారం వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత 25 ఏళ్లుగా నిరవధికంగా ఆర్.ఈ.యూ ఆధ్వర్యంలో కస్టమర్ల ఆధార అభిమానం చూరగొంటూ ఈ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ యూనివర్సిటీ వ్యవస్థాపకులు సురేందర్ నీలకంఠం, లింగమయ్య, చందు, చంద్రశేఖర్ రెడ్డి, ఉమర్ ఖాన్ తదితరులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ నీలకంఠం మాట్లాడుతూ, "జేబీ ఇన్ఫ్రా కస్టమర్లందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు. రియల్ ఎస్టేట్ యూనివర్సిటీ ప్రతి ఒక్కరికి ఆర్థిక స్వేచ్ఛను అందించడమే లక్ష్యం. ఈ సేవలను వినియోగించుకుంటే ప్రతి ఒక్కరి భవిష్యత్తు బంగారు మయమవుతుంది. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి పూజలు మన సంస్కృతిని ప్రతిబింబిస్తున్నాయి" అని తెలిపారు. రెండవ రోజు గణేశ్ పూజా కార్యక్రమంలో జేబీ ఇన్ఫ్రా ఆర్.ఈ.యూ టీం లీడర్స్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ ప్రవీణ్, మహేష్, వర్ధన్ కుమార్, స్వామి, జేబీ ఇన్ఫ్రా జి.యం వి.నరేష్ యాదవ్, మార్కెటింగ్ విభాగ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ పెన్సింగ్ క్రీడా పోటీలకు కుల్కచర్ల పార్థసారథి ఎన్నిక

కులకచర్ల, ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా కులకచర్ల గ్రామ నివాసి సామాన్య కుటుంబం కొడుదుటి పెంటయ్య కుమారుడు పార్థసారథి తెలంగాణ రాష్ట్ర క్రీడ పాఠశాల అకింపేట్ లో విద్యనభ్యసిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్, మియాపూర్ లోని బాచుపల్లిలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి పెన్సింగ్ క్రీడా పోటీలలో అండర్ 17 ఇయర్స్ ఫెన్సింగ్ బాలుర క్రీడా విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు.చదువుతోపాటు క్రీడలలో ఉన్నతమైన ప్రతిభ కనబరచిన మారుమూల ప్రాంతమైన కులకచర్ల గ్రామ నివాసి కొడుదుటి పార్థసారథికి రాష్ట్రస్థాయి పెన్సింగ్ క్రిడలో ఇది 8వ సారి రావడం జరిగింది. నాలుగవ తరగతిలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు ఎన్నిక కావడం జరిగింది.చదువుల్లోనూ,క్రీడల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన పార్థసారథి సెప్టెంబర్ 8న జరుగబోయే ఉత్తరఖాండ్ నేషనల్ పెన్సింగ్ క్రీడలకు ఎంపిక అయ్యారు.రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఫెన్సింగ్ క్రీడా విభాగంలో గోల్డ్ మెడల్ సాధించడం గమనార్హం.ఈ విషయం తెలిసిన కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పలువురు పార్థసారథిని అభినందించారు. రాబోయే కాలంలో దేశానికి ప్రాతినిధ్యం వహించాలని,ఉన్న ఊరుకు,కన్న తల్లిదండ్రులకు,గ్రామానికి, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వివిధ యువజన సంఘాల నాయకులు,గ్రామ పెద్దలు తదితరులు అభినందనలు తెలిపారు.

## పాపన్న విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు..గుర్రంపోడు మండల కేంద్రంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %-% సర్వాయి పాపన్న తెలంగాణ వీరస్వాతంత్ర్య సమరయోధుడని, ఆయన పోరాటమే నేటి తరానికి స్ఫూర్తి కావాలని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడిన పాపన్నను గుర్తుంచుకోవడం ప్రతి తెలంగాణవాసి కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో , మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగొని శ్రీనివాస్ గౌడ్, కుప్ప రాములు గౌడ్, కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి చలమల జగదీశ్వర్ రెడ్డి ,మండల అధ్యక్షులు తగుళ్ల సర్వయ్య, గౌడ సంఘం మండల అధ్యక్షులు అయిత గోని వెంకటేశం గౌడ్ ఉపాధ్యక్షులు లాలయ్య గౌడ్, మండాది సైదులు, ప్రధాన కార్యదర్శి రావుల సైదులు (ఆర్ ఎస్) పట్టణ అధ్యక్షులు రావుల సైదులు, , , బోమ్మ శ్రీనువాస్ యాదవ్ కమతం జగదీశ్వర్ రెడ్డి, మేడి వెంకన్న, చలమల యాదవ రెడ్డి, తగుళ్ల యాదయ్య, గాలి కొండలు, అయితగోని శంకర్ గౌడ్, బల్గూరి నగేష్, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, , తదితరులు పాల్గొన్నారు.

## ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఉద్యమకారుల హామీలను అమలు చేయాలి

ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య తెలంగాణ ఉద్యమకారుల జెఏసి జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్ ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు 28) సూర్యాపేట: ఉద్యమకారుల కు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఈనెల 30 నుంచి జరిగే సమావేశాల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య,తెలంగాణ ఉద్యమకారుల జెఏసి జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ ఉద్యమకారులు 14 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమూల్యమైన సమయాన్ని కేటాయించి స్వరాష్ట్రమే ధ్యేయంగా పనిచేసి రాష్ట్రాన్ని సాధించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసేలా ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలం, నాలుగు గదుల ఇండ్ల నిర్మాణం, 30 వేల పెన్షన్ సౌకర్యం కల్పించి, ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యమకారులకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా విద్య, వైద్యం, ఉద్యమకారులకు 20 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధన ఉద్యమంలో సుమారు 1200 మంది అమరులైనారని, అమరులైన కుటుంబాలను గత ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలమైందని అన్నారు. ఇప్పటి కైనా తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని పేర్కొన్నారు.



# పర్యాటక అతిథ్య రంగంలో కొత్త ధోరణులపై దృష్టి పెట్టాలి : మంత్రి జూపల్లి కృష్ణారావు



శేరిలింగంపల్లి, ప్రతినిది, ఆగస్ట్28 (ప్రజాగొంతుక) : పర్యాటక%-%అతిథ్య రంగంలో కొత్త ధోరణులపై దృష్టి పెట్టాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం నిథమ్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్) లో జాతీయ క్రీడా వారోత్సవాలను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఆగస్టు 28 నుండి 31 వరకు జరిగే ఈ వారోత్సవాల్లో ఆరోగ్యం, శ్రేయస్సు, సంస్థాభివృద్ధి అంశాలపై వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని సమూహ యోగాసనాలు, ధ్యానం చేశారు. ఈ శిబిరాన్ని నిథమ్ యోగా శిక్షకురాలు స్మృతి పాండే నిర్వహించారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు నిథమ్ విద్యార్థులు, అధ్యాపకులతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. నిథమ్ ను అగ్రగామి సంస్థగా నిలిపేందుకు విద్యార్థులు, అధ్యాపకులు కృషి చేయాలన్నారు. అంతర్జాతీయ విద్యార్థులు, పర్యాటకులను ఆకర్షించేలా నిథమ్ ను తీర్చిదిద్దాలని చెప్పారు. కొత్త విద్యా కార్యక్రమాలు, స్వల్పకాలిక, నైపుణ్యాభివృద్ధి కోర్సులను ప్రవేశపెట్టాలని, విద్యా%-%శిక్షణా పరిధిని విస్తరించాలని, ఉద్యోగ, పారిశ్రామికావకాశాలను విస్తరించాలని దిశానిర్దేశం చేశారు. క్యాంపస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వాతావరణాన్ని మరింత మెరుగుపరచాలని సూచించారు. ప్రభుత్వం తరపున నిథమ్ కు సంపూర్ణ సహకారం అందిస్తామని, పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ తో చర్చించి నిథమ్ ను మరింత అభివృద్ధి చేసేందుకు సమగ్ర కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని డైరెక్టర్ కు సూచించారు. నిథమ్ ను జాతీయ స్థాయి ప్రీమియర్ ట్రైనింగ్, రీసెర్చ్, కన్సల్టెన్సీ సంస్థగా తీర్చిదిద్దడంలో డైరెక్టర్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు చేస్తున్న కృషిని మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత పర్యాటక, ఆతిథ్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రముఖ పర్యాటక కేంద్రాలలో మౌలిక సదుపాయాలను కల్పించాలని నిర్ణయించిందన్నారు. అలాగే, రాష్ట్రంలోని చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యం కలిగిన పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేసి, వాటికి ప్రపంచ స్థాయిలో బ్రాండింగ్, ప్రచారం కల్పించేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. పర్యాటక కేంద్రాలకు కనెక్టివిటీ పెంచి, పర్యాటక వసతి, సౌకర్యాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పర్యాటక, ఆతిథ్య రంగంలో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయని, ప్రైవేట్ సంస్థలు పెట్టుబడులు పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నిథమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకటరమణ, శ్రీకారా హాస్పిటల్స్ సీనియర్ డాక్టరు. పి.ఎల్.ఎన్. పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులలల్లో మార్పువచ్చేది ఎప్పుడు . గ్రామానికి రోడ్డు వచ్చేది ఎప్పుడు

కోలాన్ గూడా నుండి ఎలిమినేడు రోడ్డు పట్టించుకోని అధికారులుగత పది సంవత్సరాల నుండి పట్టించుకోని అధికారులు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కోలాన్ గూడా నుండి ఎలిమినేడు రోడ్డు మార్గాన వెళ్లాలంటే గ్రామస్తులకు చుక్కలు చూసినట్లుగానే ఉంది రోడ్లపై కంకర పైకి తేలి మూలమలుపుల దగ్గర బైకులపై కింద పడుతున్నప్పటికీ ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోని అధికారులు ముఖ్యంగా.. ఎమ్మెల్యే దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లినప్పటికీ గత పది సంవత్సరాల నుండి ఇప్పటివరకు పరిష్కారం దొరకకపోవడంతో.. గ్రామస్తులు.. ఇకనైనా అధికారులు పట్టించుకోని వెంటనే రోడ్డు మనమత్తులు చేయాలని కోరుతున్నారు అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డ్ మెంబర్లు నాయకులకు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ కూడా పట్టించుకోకపోవడంతో... గ్రామస్తులందరూ ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది మహేశ్వరం కందుకూర్ మధ్యలో... ఫ్యూచర్ సిటీ ఉంది అంటూ ఎంతో గొప్పగా చెప్పుకునే... గ్రామాలకు ఆనుకొని ఉన్న రోడ్ల పరిస్థితి అద్వానంగా తయారు కావడంతో.. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని శాశ్వత పరిష్కారం చూపిస్తారని గ్రామస్తులు వేడుకుంటున్నారు



## వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావువరద వర్షం ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దుఅత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెం. 1077 9063211298 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు రామకృష్ణాపురం చెరువు వరద ప్రవాహాన్ని దంసలాపురం ప్రధాన రహదారి వద్ద పరిశీలించిన జిల్లా కలెక్టర్భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చింతకాని మండలం రామకృష్ణాపురం చెరువు అలుగు పారి ఉధృతితో ప్రవహిస్తున్న ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారి లోని ధంసలాపురం వద్ద గురువారం వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనాల రాకపోకలు ప్రజలు బ్రిడ్జ్ దాటకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మట్లాడుతూ అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అధికారులు పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ పని చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో వర్షం, వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు 1077 వాట్సాప్ సెల్ నెంబర్ 9063211298 లను వర్షం వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో స్థానికంగా కురుస్తున్న వర్షాలకు చెరువులు అలుగులు పారే అవకాశం ఉందని ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటించాలని సూచించారు.వర్షాల సమయం కాబట్టి రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని దీనికి సంబంధించి తహసీల్దార్లు ఎంపిడిఓలు పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కార్పోరేటర్ మేడరపు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం29 ఆగస్టు2025



# స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి కృషి

జిల్లా స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో బులియన్ మర్చంట్ నూతన కమిటీ కి సన్మానంప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు 28) సూర్యాపేట: స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు అంతటి విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన బులియన్ మర్చంట్ అసోసియేషన్ నూతన కమిటీని జిల్లా స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ వ్యవస్థ స్వర్ణకారుల ఉనికికి ప్రమాదం తెచ్చేలా ప్రస్తుతం ఉందని తెలిపారు. యూనియన్ సభ్యులు అంతా ఐక్యంగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేసుకోవాలన్నారు. ప్రభుత్వాలు స్వర్ణకారులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇటీవలనూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అంతటి విజయ్ తో పాటు ప్రధాన కార్యదర్శి మన్నెం సింహాద్రి, కోశాధికారి బూర్లె మధు సూధన్ ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి తొగిటి మురళి, రాష్ట్ర గౌరవ సలహాదారులు నారాయణదాసు రామాచారి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాణాల శ్రీనివాస్, శ్రీపాద లక్ష్మణాచారి, చేపూరి లక్ష్మణాచారి, నారాయణదాసు వెంకన్న, జానీ, కందుకూరి రమేష్,నాగాచారి, బోనగిరి పవన్, రంగ రవితేజ, కొక్కిమల్లఅనిల్ కుమార్, పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ముమ్మరంగా రోడ్డు నిర్మాణ పనులు

ప్రజా గొంతుకు న్యూస్ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిజిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి,పంచాయతీ రాజ్ శాఖ ఈఈతో కలిసి పలు రోడ్లను పరిశీలించి రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించిన ఎమ్మెల్యే నియోజకవర్గంలోని నర్సంపేట పట్టణంతో పాటు పలు మండలాలలో రోడ్ల నిర్మాణం పనులు ముమ్మరంగా సాగుతున్నాయని,నూతన పనుల కోసం నేడు ఎమ్మెల్యే జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి,పంచాయతీ రాజ్ ఈఈ తో కలిసి నెక్కొండ మండలం పత్తిపాక,నెక్కొండ తండా,చెన్నారావుపేట మండలం లింగగిరి,పాపయ్యపేట,నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామాల్లో నూతన అంతర్గత రోడ్లు,ప్రధాన



రహదారులను పరిశీలించారు.ఈ రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని,ఈజీఎస్ మరియు ఇతర నిధులతో నిధులను మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# భారీ వర్షాల దృష్ట్యా అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దు:

## మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ : ఆగస్టు 28 జగిత్యాల జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అవసరమైతే తప్ప బయటకు ఎవరు రావద్దని జగిత్యాల మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్ అన్నారు.గురువారం రాయికల్ మండలంలోని రామాజీపేట- భూపతిపూర్ గ్రామాల మధ్యలోని వాగు అకాల వర్షాలతో ఉదృతంగా ప్రవహిస్తూ రాకపోకలకు అంతరాయం గా ఉండటంతో స్థానిక నాయకులతో కలిసి వాగును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, కరెంటు స్తంభాలు కరెంటు వైర్లను ముట్టుకోవద్దని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్,పట్టణ అధ్యక్షుడు అనిల్, కో-ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్లు ఎనుగందుల ఉదయశ్రీ, మరంపెల్లి రాణి సాయికుమార్, మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ, నాయకులు దుగ్యాల రమాపతిరావు,ప్రశాంత్ రావు,కోల రాజు, సంతోష్ రావు,సత్యంరావు, అంబాల రాము, నర్సయ్య,రవీందర్ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు

# కళాశాలలకు శుక్రవారం సెలవు

మెదక్ జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 28 )భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు శుక్రవారం (29.08.2025) సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్



తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు విధిగా సెలవు పాటించాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు.

# గణనాథడు పూజలో పాల్గొన్న మహిళలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం రఘు థియేటర్ మెయిన్ రోడ్ లోధర్మ రక్షణ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల అందరి సాయ సహకారాలతో గణనాథుని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయకంగా.. పూలు



పండ్లు కొబ్బరి టెంకాయలతో స్వామి కి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ విజయ గణపతి స్వామి వారి పూజ ఎంతో వైభవంగా జరిగింది.అందరిని ఐకమత్యంగా కలిసి సుఖ సంతోషాలతో భోగభాగ్యాలతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండేలా చూడు స్వామి అని భక్తులు గణనాథుని వేడుకున్నారు.

# పలు కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి

ప్రజా గొంతుకు న్యూస్ దుగ్గొండి గుండెలుపల్లె గ్రామానికి చెందిన మండల కాంగ్రేస్ కోశాధికారి జంగిల్ రవి తల్లి జంగిల్ లచ్చమ్మ సంవత్సరిక కార్యక్రమం జరిగింది . దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన గై రవీందర్ గారి దశ దిన కర్మ కార్యక్రమం జరిగింది. శివాజీ నగర్ గ్రామానికి చెందిన కుసుంబ రాజు అనారోగ్యంతో మృతి చెందారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు చుక్క రామేష్ మాజీ సర్పంచ్ ఎర్రల బాబు వర్కింగ్ ప్రెసిడెంట్లు ఓలిగే నర్సింగరావు ఇంగోలి రాజేశ్వరావు డైరెక్టర్ దంజ నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిలి నగేష్ కొలిపాక బుచ్చయ్య మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుఖినే నాగరాజు శ్రీను మండల యూత్ నాయకులు కొలుగూరి సుమంత్ తదితరులు పాల్గొన్నారు



# కొత్తూరు గ్రామ కురుమ సంఘం అధ్యక్షునిగా.. రవితేజ

కందుకూర్ కురుమ సంఘం అధ్యక్షుడు అచ్చన్న పాండు కురుమ ఆధ్వర్యంలో ఏకగ్రీవం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కొత్తూరు గ్రామంలో... నూతన కురుమ గ్రామ సంఘం అధ్యక్షునిగా చిన్న మూతి రవితేజ కురుమను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి.. గ్రామంలో కురుమ సంఘం నాయకులు మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఎగిడి సత్తయ్య కురుమ మరియు కందుకూర్ కురుమ సంఘం అధ్యక్షుడు అచ్చన్న పాండు కురుమ ఆధ్వర్యంలో... గ్రామ కురుమ సంగం అధ్యక్షునిగా చిన్న మూతి రవితేజను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షులుగా దయ్యాల అనిల్ కుర్మా మరియు దయ్యాల సురేష్ కుర్మా ప్రధాన కార్యదర్శిగా దయ్యాల శివకుమార్ కురుమ కోశాధికారిగా శంకర్ చెన్నయ్య కురుమ కార్యవర్గ సభ్యులుగా... దయ్యాల ప్రశాంత్ దయ్యాల మధు దయ్యాల సతీష్ దయ్యాల శివశంకర్ సలహాదారులుగా.. దయ్యాల నరసింహ పెద్ద కురుమ దయ్యాల రమేష్ కురుమ దయ్యాల శ్రీనివాస్ కురుమ దయ్యాల శ్రీకాంత్ కుర్మా దయ్యాల తిరుపతి కురుమ దయ్యాల ప్రశాంత్ కుర్మా దయ్యాల శేఖర్ కురుమ లను సంఘం ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు కురుమ సంఘం అధ్యక్షుడు ఎగిడి జగదీష్ కురుమ మాజీ సర్పంచ్ ప్రభాకర్ టి ఎన్ ఎస్ ఎఫ్ కందుకూరు మండల అధ్యక్షులు దయ్యాల శ్రీకాంత్ తదితరులు నాయకులు పాల్గొన్నారు చిన్న మూతి రవితేజ మాట్లాడుతూ... నన్ను నమ్మి ఈ బాధ్యతను అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ దొడ్డి కొమరయ్య ఆశయాల కోసం పోరాడుతానని కురుమ సంఘం అభివృద్ధి కొరకై పోరాడుతానని తెలియజేయడం జరిగింది



# మృతుని కుటుంబానికి 50 కిలోలబియ్యం వితరణ

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:28:: మద్దూరు న్యూస్::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిళ్ళాపుర్ గ్రామానికి చెందిన దండ్ల నరసింహులు కుమారుడు దండ్ల నవీన్ కుమార్, ఇటివలే ప్రమాదవశాత్తు హాస్పిటల్ లో మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇట్టబోయిన కనకచంద్రం, వారి కుటుంబాన్ని పరామర్శించి, తన వంతు సహాయంగ, 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, అందరితో స్నేహభావం కల వ్యక్తి నవీన్ ప్రమాదవశాత్తు మృతి చెందడం చాలా బాధాకరమని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఆపదలో అండగా మేము ఉంటామని వారి కుటుంబ సభ్యులకు బరోసా ఇచ్చారు, వారితోపాటు సుంకోజు శ్రీశైలం, మేక శ్రీనివాస్, ఇట్టబోయిన మధు, శ్రీరాముల వెంకటేష్, కొడిదల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంతో పాటు పాలు ప్రాంతాలు సందర్శించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 28 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లా లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ అన్నారు.జిల్లా కేంద్రంతో పాటు అన%శీ%తారం వద్ద గల వాగును, ధర్మపురి గోదావరి



ప్రాంతాన్ని, రాయపట్నం బ్రిడ్జిని సందర్శించారు. ఈ సందర్భంగా నది వద్ద ప్రస్తుత నీటి మట్టం, ప్రవాహం వేగం, సేఫ్టీ బారికేడ్లు, రక్షణ చర్యలను పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల నుండి నీటి ప్రవాహం కొనసాగుతున్న దృశ్య నీటి ప్రవాహం ఉదృతంగా ఉంటుంది కావున నది పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నీటి ప్రవాహాని అంచనా వేయకుండా స్నానాలు చేయడానికి నది లోపలికి వెళ్లే ప్రయత్నం చేయవద్దన్నారు. వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు,కాలువలు,కుంటలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాల సమీపంలోకి వెళ్లవద్దని సూచించారు.అత్యవసర పరిస్థితిలో తప్ప బయటకు రాకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండాలని, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా చైతన్య పర్చాలని సూచించారు.ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ధర్మపురి సి.ఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్.ఐ ఉదయ్ కుమార్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

దేశోజు రాజేష్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం ప్రజా గొంతుక న్యూస్, (ఆగస్టు 28)సూర్యాపేట:విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నారు.జిల్లా కేంద్రంలోని కృష్ణ నగర్ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేశోజు రాజేష్,పిట్టల సత్య కృష్ణ పుట్టినరోజు సందర్భంగా కృష్ణ నగర్ కాలనీ కిషోర్ థియేటర్ సమీపంలో ఎనిమిదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేక్ కట్ చేశారు.అనంతరం దేశోజు రాజేష్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం దాత దేశోజు యాదగిరి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.అన్నదానం పరబ్రహ్మ స్వరూపమని అన్నదానం మహాదానమని ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవరుచుకోవాలని అన్నారు. గణ నాథుడు సకల శుభాలు కల్గించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జహీర్,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నారాయణ, రాజు, వేణు, కృష్ణ,బాలయ్య, త్రినాథ్, మహేందర్, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి,మిల్కిరాజు,మల్లయ్య, రామ్మూర్తి సార్, విజయ్, దేశోజు నిఖిత తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం

ప్రజా గొంతుకు న్యూస్ నర్సంపేట విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ వారు నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్వామివారి మొదటి రోజు పూజా కార్యక్రమం వేదమంత్రోత్సవాలతో చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ పూజలో కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి దీవెనలు అందుకొన్నారు తొలి రోజు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డులోని మహిళా సోదరిమనులు, గణేష్ భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## తాటి బెల్లం టీ తో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు

తాటి బెల్లం టీ నూతన షాపును ప్రారంభించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం చంద్రశేఖర్ ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు 28) సూర్యాపేట: వినియోగదారుల మన్నలను పొందాల ని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం చంద్రశేఖర్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం 60 ఫీట్ రోడ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన తాటి బెల్లం టీ దుకాణం ను



ప్రారంభించి మాట్లాడారు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో ఎదగాలని అన్నారు. పేద, ధనిక తేడా లేకుండా అందరూ తాగేది తాటి బెల్లం టీ మాత్రమే అని అన్నారు. రుచికరమైన తాటి బెల్లం టీ ని అందించి వినియోగదారుల మన్ననలను పొందాలి అని అన్నారు. అనంతరం నిర్వాహకులు తాటి వెంకటేశ్వర్లు, హరిత మాట్లాడుతూ తాటి బెల్లం టీ అనేది టీలో సాధారణ పంచదార బదులు తాటి బెల్లం (పామ్ షుగర్) ఉపయోగించి తయారుచేసే ఆరోగ్యకరమైన పానీయం అని తెలిపారు. ఈ టీ తాగడం వల్ల రోజంతా ఎనర్జీగా ఉండేలా చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గండూరి రమేష్, అన్నెపర్తి రాజేష్, బొలిశెట్టి మధు, తాటి ఆంజనేయులు, తాటి చంద్ర శేఖర్,బి,మల్సూరు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదానం

జనగామ ప్రతినిధి( ప్రజా గొంతుక ) ఆగస్టు 28:జనగామ జిల్లా పెద్దపాడు గ్రామంలో బస్టాండ్ కూడలి వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు



చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి శ్రీ తేజ సీడ్ ఇండియా మార్కెటింగ్ డైరెక్టర్ కె శ్రీనివాసరెడ్డి మరియు వెంకటేశ్వర ఫర్టిలైజర్ జనగామ మార్కెటింగ్ డైరెక్టర్ మరిపెద్ది సరిత తిరుపతిరెడ్డి, సంయుక్తంగా విగ్రహాన్ని అందచేయడం జరిగింది, కార్యక్రమంలో భాగంగా విగ్రహ దాత సరిత తిరుపతి రెడ్డి కుమార్తె అక్షయ జన్మదినం పురస్కరించుకొని సరిత తిరుపతి రెడ్డి, నామాల మంజుల సారయ్య, గౌడ్ గురువారం రోజున గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు మోకు లక్ష్మీ మల్లారెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో అన్నదాత తిరుపతి రెడ్డి, సారయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలకు స్వామివారి వారి ఆశీస్సులతో పాడి పంటలు పండి రైతులు సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మచ్చ సిద్దులు, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్, యాదవ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సరికొండ సురేందర్ రెడ్డి, తరిగొప్పుల మాజీ సర్పంచ్ సునీత సుధాకర్ రెడ్డి నామాల రాములు నామాల యాదగిరి, నామాల అశోక్,నామాల రవి అలియాస్ రాజు, పెద్ద పహాడ్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మరియు గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆపదలో నేనున్నానంటున్న మట్టి శ్రీనివాస్

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, తమ్మడపల్లి గ్రామానికి చెందిన మోత్కూరి రాములు గత రెండు రోజుల క్రితం మరణించిగా వారి కుటుంబాన్ని శ్రీనివాస ఫంక్షన్ హాల్ యజమాని మట్టి శ్రీనివాస్ పరామర్శించి, ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చి వారి తరఫున 5000 నగదు,50 కిలోల ల బియ్యంనీ అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్( డైరెక్టర్) బేజాడి సిద్దులు, గోలకొండ నాగరాజు, మోత్కూరు మల్లయ్య, జేరిపోతుల నరసింహులు గోలకొండ బాబు, మోత్కూర్ కొమరయ్య, మోత్కూర్ రవి, మోత్కూరు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## వరదనీటి ప్రవాహ సమస్యను శాశ్వతంగాపరిష్కరిస్తామన్న ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ ఆగస్టు 28 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజులరామారం డివిజన్ లోని ఆదర్శ్ నగర్ లో వరద నీటి ప్రవాహ సమస్యను పరిశీలించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్. 125 – గాజుల రామారం డివిజన్ ఆదర్శ్ నగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఇళ్లలోకి నీరు చేరినట్లు స్థానిక కాలనీ వాసుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కాలనీని సందర్శించి వరద నీటి ప్రవాహ సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి వరద నీటి ప్రవాహంతో పాటు మురుగునీటి సమస్యను పరిష్కరించామని, ఎత్తయిన కాలనీల నుంచి వస్తున్న వర్షపు నీటితో లోతట్టు ప్రాంతాలలోని ఇళ్లలోకి నీరు చేరడం వల్ల ఈ సమస్య తలెత్తుతుందని అనంతరం ఎమ్మెల్యే అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ... యుద్ధ ప్రాతిపదికన వర్షపు నీటి ప్రవాహ సమస్యను పరిష్కరించాలని, ఈ సమస్య శాశ్వత పరిష్కారానికై ప్రత్యేక ప్రణాళికలను రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సులముల గోపాల్, ప్రధాన కార్యదర్శి కె.సాగర్ రావు, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, సలహాదారు దయాకర్, కాలనీ వాసులు కృష్ణ, వి.గోపాల్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, చిన్నా చౌదరి, చందు సుంకరి, నవీన్,శివ నాయక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అభిమానంతో రక్తదానం చేసిన నాయకుడు...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భారతి దంపతుల వివాహ దినోత్సవ సందర్భంగా హైదరాబాదులో చిరంజీవి బ్లడ్ బ్యాంక్ వద్ద తెలంగాణ రాష్ట్ర వైఎస్ఆర్ అభిమాని బొడ్డు ప్రవీణ్ గత 15 సంవత్సరాలుగా బ్లడ్ డొనేషన్ చేయడం జరుగుతుంది. అనంతరం వారు మాట్లాడుతూ ఆ దేవుడి ఆశీస్సులు, వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో ప్రజల ఆశీస్సులు జగనన్న కుటుంబానికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలియజేశారు.



## ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం : కార్పొరేటర్ ఉప్పలపాటి

శేరిలింగంపల్లి ప్రతినిది, ఆగస్ట్ 28 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్ నారాయణ కాలేజీ నుండి దీప్తి శ్రీనగర్ కాలనీ వరకు రూ 43 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మాణం చేపడుతున్న వరద నీటి కాలువ నిర్మాణం పనులను గురువారం చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ రెడ్డి తో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ వరద నీరు కాల్వ నిర్మాణం పనులు త్వరలో పూర్తిచేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుంది అని, మియాపూర్ డివిజన్ చందనగర్ డివిజన్ పరిధిలోని చుట్టుపక్కల కాలనీ వాసులకు ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు లబ్ధి చేకూరునని తెలిపారు. మియాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అన్ని రకాల మౌళికవసతుల కల్పనకు కృషి చేస్తాం అని, మౌళికవసతులు కల్పించడంలో ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా చూస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు.



## పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలో ఎంఆర్ఐ, సిటీ స్కానింగ్ సౌకర్యం కల్పించాలి.వై యాకయ్య .

ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు సిపిఐఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలోపెద్దపల్లి ప్రధాన ప్రభుత్వ హాస్పిటల్ ను సందర్శించిన సిపిఎం బృందం.అనంతరం సిపిఐఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై యాకయ్య మాట్లాడుతూ, ఆసుపత్రిలో పేషంట్లను కలిసి వారి సమస్యలు తెలుసుకుని ,సూపర్డెంట్ శ్రీధర్ తో మాట్లాడి ఆసుపత్రికి కావలసిన సౌకర్యాల కోసం కూడా తెలుసుకున్నారు .జిల్లాలో ఉన్న ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రికి రోజు సుమారుగా 900 మంది వివిధ సమస్యల కోసం ఆసుపత్రికి పెషేంట్ల వస్తున్నారు, వారందరికీ మెరుగైన వైద్యాసేవలు అందిస్తున్నారు. ఇంకా కొన్ని సౌకర్యాలు ముఖ్యంగా ఎం ఆర్ ఐ, సిటీ స్కానింగ్ , న్యూరో స్పెషలిస్ట్ గుండె సంబంధిత డాక్టర్లను కూడా లేరు వారిని నియమించాలి కొత్త హాస్పిటల్ భవన నిర్మాణం జరుగుతున్న సందర్భంగా సందర్భంగా జిల్లా కార్యదర్శి యాకయ్య ప్రభుత్వాన్ని కోరారు .జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి హాస్పిటల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ దృష్టికి ,స్థానిక ఎమ్మెల్యే మంత్రుల దృష్టి కూడా సిపిఎం పార్టీ తరఫున తీసుకెళ్లి ఈ సమస్యల పరిష్కారానికి సిపిఎం పార్టీగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా వై యాకయ్య తెలిపారు. ఆసుపత్రిని సందర్శించిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సారయ్య, కల్లేపల్లి అశోక్, నాయకులు శ్రావణ్, కుమ్మరి నవీన్, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.




## ది హాలియా లైట్ మోటర్ వెహికల్ యూనియన్ అడ్డా ప్రారంభం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు:28 హాలియా లైట్ మోటర్ వెహికల్ యూనియన్ అడ్డా ఓపెనింగ్ చేసిన ముఖ్య అతిథులు. కాకునూరి నారాయణ గౌడ్, కుందూరు వెంకటరెడ్డి,తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డిహాలియా మున్సిపాలిటీలో నిత్యం పెరుగుతున్న రద్దీ కారణంగా ఆర్థికనడుపుకుంటున్న కార్లు అడ్డా లేక రోడ్లపై పెట్టడం తో ట్రాఫిక్ అంతరాయంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగడంతో రామాలయం గుడి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో కార్ల అడ్డా ఏర్పాటు చేసుకుని ఓపెనింగ్ చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాధవరం నరేందర్ రావు, మండలం ముత్యాలు, మరియు డ్రైవర్స్ ఓనర్స్, చేరుపల్లి ముత్యాలు, బందిలి పెద సైదులు,కర్ణ రమణ రెడ్డి,బొంగరాల యేసురాజు,వెంకట్ రెడ్డి, సైదులు,సంతోష్ రెడ్డి, అనిల్,చంద్రం,తదితరులు పాల్గొన్నారు

## కుండపోత వర్షానికి కూలిన 20 ఇండ్లు



ప్రజాగొంతుక (పాపన్నపేట, ఆగస్టు 28)పాపన్నపేట మండల వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షానికి జన జీవనం ఇబ్బందికరంగా మారింది. మండలం లోని పలు గ్రామాలలో 20 ఇండ్లు కూలినట్లు గురువారం తహశీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. పురాతన ఇండ్లలో ప్రజలు ఉండకూడదని,మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి .

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం29 ఆగస్టు2025

# భయం గుప్పిట్లో .. పాపన్నపేట





ప్రజాగొంతుక(పాపన్నపేట, ఆగస్టు 28)వరుణుడి ప్రతాపంతో పాపన్నపేట వణికింది. రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదు కావడంతో ఎటు చుసిన వరద నీరు కనిపించింది. మంగళవారం రాత్రి నుండి బుధవారం సాయంత్రం వరకు కురిసిన భారీ వర్షానికి మెదక్,పాపన్నపేట మండల ప్రజల జన జీవనం భయం గుప్పిట్లో కోనసాగింది. పలు గ్రామాలు తడిసి ముద్దయ్యాయి. ఎల్లాపూర్ వంతెన వద్ద నీటి ప్రవాహాన్ని బుధవారం తహసీల్దార్ సతీష్ కుమార్,ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు. వంతెన పై నీరు ప్రవహించడంతో మెదక్ – పాపన్నపేట కు బుధవారం రాత్రి నుండి రాకపోకలు బంద్ అయ్యాయి. బారాకానాల వద్ద నీటి ప్రవాహం ఎక్కువ ఉండడంతో పాపన్నపేటలో సైతం పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. సింగూరు ప్రాజెక్ట్ నుండి మళ్ళీ నీటిని విడుదల చేశారు. ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం ముందు నుండి వరద ప్రవాహం కొనసాగుతుంది. మంజీరా నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. పాపన్నపేట లోని సాలం చెరువు,పాత చెరువు,ఆయా గ్రామాల లోని చెరువులు నిండి రహదారుల పై నుండి నీరు ప్రవహిస్తుంది. పాపన్నపేట – మిన్పూర్, కుర్తివాడ – యూసుఫ్ పేట రహదారిలో నీటి ప్రవాహం,పాపన్నపేట నుండి మల్లంపేట వెళ్లే దారిలో సాలం చెరువు నిండి రహదారి పై నీరు,అర్కేల వద్ద రహదారి కోతకు గురైంది. గిరిజన తండా లకు రాకపోకలకు అంతరాయం కలిగింది.నారు వేసిన వరి పంట పొలాలు మునిగి పోయాయి. పంట పొలాలు నది చెరువుల వలే తలపించాయి. అన్నదాత కు ఈ వర్షం నిరాశను మిగిల్చింది. ఆయా గ్రామాలలో సుమారు 20 ఇండ్లు కూలిపోయాయి. బుధవారం వినాయక చవితి వేడుక సాదాసీదా గా జరిగింది.

## అమ్మపల్లి రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఓటర్ లిస్ట్ ప్రదర్శన




ప్రజా గొంతుక ప్రతినిధి మక్తల్:– ఆగస్టు 28 తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకారంగా మాగనూరు మండలం అమ్మపల్లి గ్రామంలో నూతనంగా రూపొందించి అమ్మపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నేడు ప్రదర్శించిన ఓటర్ లిస్టులో వార్డులలో ఏవైనా పొరపాట్లు ఉంటే 30.08.2025 వ తేదీ వరకు గ్రామ పంచాయతీ లో సవరణకు దరఖాస్తు చేసుకోగలరనీ పంచాయతీ కార్యదర్శి బి.రవికుమార్ సూచించారు ఇంటి పేరులో ఏమైనా పొరపాటు ఉన్నా ఇంటి అడ్రస్ లో ఏదైనా పొరపాటు ఉన్నా స్థానికంగా ఉండే "బూత్ లెవెల్ అధికారి (%దీూా%)" ను సంప్రదించి సరి చేసుకోగలరు.అలాగే ఓటు హక్కు కలిగి ఉండి ఓటర్ లిస్టులో పేరు కనబడకపోయినా గ్రామము పేరు తప్పు పడిన.ఒక ఒకే కుటుంబానికి చెందిన కుటుంబ సభ్యుల పేర్లు వేరే వేరే వార్డులలో నమోదైన సవరించుకోవడానికిబిగ్రామ పంచాయతీ కార్యదర్శులు సంప్రదించగలరుకొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకునేవారులిమీ సేవలో అప్లై చేసుకొని సంబంధిత మండల %వీ=ూ% కు ఇవ్వగలరుగ్రామంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులు ఈ ఓటర్ లిస్ట్ పై దృష్టి సారించి తప్పు ఒప్పులను వెంటనే సవరించుకోగలకోరార గ్రామ రాజకీయ పార్టీ నాయకులకు గ్రామపంచాయతీ కార్యదర్శి బి.రవికుమార్ ఒక ప్రకటనలో కోరారు.



# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

ప్రజాగొంతుక,చౌడాపూర్:బిజెపి మండల అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం రోజున మండల కేంద్రంలోకాంగ్రెస్ పార్టీ హామీల అమల్లో కాంగ్రెస్ విఫలం,గుంతల మయమైన గ్రామాలలో రవాణా ను వెంటనే బాగు చేయాలి,6 గ్యారెంటీలలో విఫలం మైన కాంగ్రెస్ ప్రభుత్వం,బోకస్ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అని ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండల పరిధిలో ని పలు గ్రామాల రోడ్డు వ్యవస్థ ని మెరుగు పరుచాలి,మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ప్రత్యేక భవనాలు నిర్మించి శాఖల వారీగా కేటాయించాలి అని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద రావు,వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి,పరిగి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారుతి కిరణ్ బోనేటి,వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు బందయ్యా,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కేశవులు,పరిగి అసెంబ్లీ కన్వీనర్ నరసింహులు,సౌమ్య రెడ్డి,జానకిరామ్,జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్,రామ్ రెడ్డి,కుల్కచర్ల మండల అధ్యక్షులు వెంకటేష్,పరిగిమండలఅధ్యక్షులురూరల్అనసూయశ్యామ్,హరికృష్ణ,మండలప్రధానకార్యదర్శి రాజశేఖర్,వెంకటేష్,మాసయ్య,రామాంజనేయులు,శివకుమార్,జిల్లాసీనియర్నాయకులుమల్లిక ార్జున్,పురుషోత్తం,అశోక్,రామచంద్రయ్య,ఆంజనేయులు,బాలరాజు,ప్రవీణ్,నరేష్,మహేష్,శంకర్,కృష్ణ,రాము,రమేష్,తరుణ్,రాజు,సంతోష్,రమేష్,మల్లేష్,నరసింహులు,శీను, రామచంద్రయ్య,అంజయ్య,జయరాం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొండూరు గ్రామ పంచాయతీ ముందు ధర్నా




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చిన్న కొండూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ నందు ధర్నా నిర్వహించి గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో అంగన్వాడి స్కూల్ దగ్గర డ్రైనేజీ నిర్మించాలని గత ఆరు నెలల కిందనే గ్రామపంచాయతీ కార్యదర్శి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అయినా నేటికీ ఆ సమస్య అక్కడనే ఉండిపోయింది గ్రామంలో కృష్ణ వాటర్ పైప్ లైన్లు అక్కడక్కడ పగిలిపోయిన వాటిని రిపేరు చేయకుండా వదిలేసిన అధికారులు చిన్న కొండూరు నుండి తూర్పు గూడెం వరకు బీటీ రోడ్డు వెయ్యాలని గ్రామంలో కోతల బెడద పూర్తిగా నివారించాలని హైస్కూల్లో డైనింగ్ హాల్ పిల్లర్ల వరకు లేపి వదిలేసిన ప్రభుత్వం స్కూల్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేస్తుంటే కోతులు వచ్చి విద్యార్థుల ఖర్చు తున్నాయి గ్రామంలో వీధిలైట్లు వెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుమండల కార్యదవర్గ సభ్యులు చింతల సుదర్శన్ మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ పార్టీ సీనియర్ నాయకులు ఎలక రాజు యాదగిరి చీమకండ్ల శ్రీరాములు చింతల మల్లేష్ తూర్పునూరు జంగయ్య బక్క యాదయ్య ఎస్కే ఇబ్రహీం ఘర్షలింగస్వామి కొంతం రామకృష్ణారెడ్డి చెరుకు సురేష్ ఎలకరాజు ఆంజనేయులు ఎస్.కె షబ్బీర్ ఆవన గంటి యాదయ్య ఆమనగంటి అచ్చయ్య ఎలక రాజు బాలు కేసాని యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఐ జి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని పూజలు.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రపురం ఆగస్టు 28, పటాన్చెరువు నియోజకవర్గం తెల్లాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎం ఐ జి సెకండ్ ఫేస్ కాలనీలో , ఎం ఐ జి గణేష్ ఉత్సవ కమిటీ వారు గత 24 స: సంవత్సరం నుండి గణనాథ ్ని ఉత్సవాలు ఇక్కడ నిర్వహిస్తున్నామని కమిటీ వారు తెలిపారు, ఆ గణనాథుని ఆశిస్సూ వల్ల అందరూ సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉన్నారని సకాలంలో వర్షాలు కురిసి సస్యశ్యామలముగా మన మన ప్రాంతాలు ఉన్నాయని, మన దేశము లో అందరూ సుఖశాంతులతో శాంతియుతంగా వర్ధిల్లాలని ఆ గణనాథుడు అందరి కోరికలు నెరవేర్చాలని కోరుకుంటూ, ఈ సంవత్సరం కూడా అందరూ వచ్చి ఆ స్వామివారి యొక్క తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆశిస్సులు పొందాలని కోరుచున్నాము అని కమిటీ వారు తెలిపారు. ప్రకృతిని పాడు చేయకుండా మట్టి వినాయకుని గత సంవత్సరం నుండి నిర్వహిస్తున్నామని ఈకో ఫ్రెండ్లీ గణేష్ ని ప్రతి ఇంటనిర్వహించాలని ప్రకృతిని మనమే కాపాడాలని భావితరాలకు దీని ఫలములు అందాలని కోరుకుంటూ, ఈ సంవత్సరం మట్టి గణేశుని మంటపంలోనే తయారు చేయడం జరిగింది, గణనాథుని నవరాత్రులు ముగిసిన తర్వాత, నిమజ్జనం రోజు స్వామివారినీ మంటపంలోనే పాలతో అభిషేకం చేస్తూ నిమజ్జనం చేస్తామని, నిమజ్జనంలో పాల్గొనదలచిన భక్తులు తమ పాల ప్యాకెట్ తో రావలసిందిగా ఆలయ కమిటీవారు భక్తులకు కోరడం జరిగింది,



## క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేసిన జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే

శేరిలింగంపల్లి ప్రతినిది, ఆగస్ట్ 28 (ప్రజాగొంతుక) : రానున్న గణేష ఉత్సవాల నిమజ్జనానికి అవసరమైన ఆయా ఏర్పాట్లను ముందస్తు ప్రణాళిక తో పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం శేరిలింగంపల్లి జోన్ లోని పలు ప్రాంతాల్లో క్షేత్ర పరిధిలో పర్యటించి శానిటేషన్ పరిస్థితిని, రోడ్ల స్థితిగతులను, చెరువులను తనిఖీ చేసి ఆయా అధికారులకు పలు సూచనలు చేశారు. ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 07 వరకు గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా ఆయా అధికారులు సమన్వయంతో ముందస్తు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ సజావుగా జరగాలని, ఎలాంటి ఫిర్యాదులు రావద్దన్నారు. క్షేత్ర పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పై నిరంతరం పర్యవేక్షణ చేయాలని శానిటేషన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ దుర్గం చెరువు, మల్కం చెరువు, గోపి చెరువు, నల్లగండ్ల చెరువులను పరిశీలించారు. సాకి చెరువు వద్ద గల బేబీ పాండ్ ను గణేష్ నిమజ్జనం కొరకు సిద్ధం చేయాలని తెలిపారు. గంగారం చెరువు చుట్టుపక్కల నివాసిత ప్రాంతాల్లో డెంగ్యూ కేసులను గుర్తించడం జరిగిందని, నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలని ఎంటమాలజీ శాఖ అధికారులకు ఆదేశించారు. ఎప్పటికప్పుడు నివేదికను ప్రధాన కార్యాలయం మరియు జోనల్ కార్యాలయలకు పంపాలని తెలిపారు. గంగారం చెరువులో ఉన్న వాటర్ హై సిల్టింగ్ ను యుద్ధప్రాతిపదికన తొలగించాలని, చెరువు నుండి తీసిన గుర్రపు డెక్క తదితర వ్యర్థాలను ఎప్పటికప్పుడు ఎత్తివేయాలని, వారం లోగా పని పూర్తి కావాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు.డార్క్ స్పాట్స్ వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, వినాయక నిమజ్జనం సందర్భంగా విగ్రహాల ర్యాలీ కొనసాగే రహదారులను బాగుండేలా చర్యలు చేపట్టాలని, రోడ్ల పై పాట్ హెూల్స్ లేకుండా వెంటనే పూడ్చాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గణేష్ నిమజ్జన ప్రొసీషన్ రూట్లలో బి టి రోడ్లపై డిడిఎం లేయేర్ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. నిమజ్జన ప్రదేశాల్లో/ ప్రాంతాల్లో భక్తులకు మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్, లేక్స్, ఇంజనీరింగ్, తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా లో తమ పేర్లను సరిచూసుకోవాలి





మహమ్మదాబాద్ ఆగస్టు 28ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని నంచర్ల గ్రామ పంచాయతీలలో ఓటర్ జాబితాలో తమ పేర్లను పలిశించి,ఏవైనా పొరపాట్లు ఉంటే చూసి వెంటనే సరి చేసుకోవాలని పంచాయతీ అధికారులు సూచించారు.ఇంటి పేరులో ,ఆధార్ కార్డు,ఇంటి అడ్రస్ లో ఏదైనా పొరపాటు ఉన్నా స్థానిక గ్రామ పంచాయతీ ను సంప్రదించి సరి చేసుకోవాలన్నారు. ఓటు హక్కు కలిగి ఉండి ఓటర్ లిస్టులో పేరు కనబడకపోయిన,ఒక ఒకే కుటుంబానికి చెందిన కుటుంబ సభ్యుల పేర్లు వేరే వేరే వార్డులలో నమోదైన సవరించుకోవడానికిగ్రామ పంచాయతీ కార్యదర్శులు సంప్రదించాలని సూచించారు.18 సంవత్సరాల వయస్సు నిండిన నూతన యువత ఓటరుగా తమ పేర్లను మీ సేవలో అప్లై చేసుకొని సంబంధిత మండల తాహసిల్దార్ సమర్పించాలన్నారు.ఈ రోజు గురువారం నంచర్ల గ్రామంలో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సివియర్ వార్డ్ జే.వీరాజీ, మాజీ ఉప సర్పంచ్ డి.పావని వెంకట్, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జి.లక్ష్మీకాంత్ రెడ్డి,వి.లక్ష్మీకాంత్ రెడ్డి,ఎస్.శ్రీనివాస్,సి.అంజిలయ్య, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ది ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణపతి పూజలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ది ప్రెస్ క్లబ్ చౌటుప్పల్ సారథ్యంలో, చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డు లో గల బాలాజీ టెంపుల్ పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ విఘ్నేశ్వర స్వామి కి గురువారం 2వ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ది ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు దోనూరి రామ్ రెడ్డి,సతీష్ వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్వామీనాదం కృష్ణ తదితరులు విలేకర్లు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీ మధు, బీఆర్ఎస్ నాయకులు దిండిగల అరటిపండ్లతో మూగ జీవాల ఆకలి తీర్చారు



ప్రజాగొంతుక/ హైదరాబాద్/ ఆగస్టు /28ఆకలితో నఖనఖలాడుతున్న మూగ జీవాలకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఎమ్మెల్సీ తాతా మధు, బీఆర్ఎస్ నాయకులు దిండిగల రాజేందర్ తదితరులు అరటిపండ్లు అందించి తమ విశాల హృదయాన్ని మరోసారి చాటుకున్నారు.ఎంపీ రవిచంద్ర,ఎమ్మెల్సీ మధు కొత్తగూడెం నుంచి ఖమ్మం వెడుతూ మార్గమధ్యాన అటవీ ప్రాంతంలో ఆహారం కోసం రోడ్డుపై అటూఇటూ పరుగులు పెడుతున్న కోతులకు అరటిపండ్లు అందించి ఆకలి తీర్చారు.




# చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

సత్తుపల్లి ఆగష్టు 28, ప్రజా గొంతుక న్యూస్ :కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు,వేంసూరు తాసిల్దార్,ఎంపీడీఓ,వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్,భీమవరం కాంగ్రెస్ నాయకులు చంటి,నాయకులు, వేంసూరు గ్రామం,రైతు వేదిక నందు వేంసూరు మండల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు,వేంసూరు తాసిల్దార్,ఎంపీడీఓ,వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ భీమవరం కాంగ్రెస్ నాయకులు చంటి,నాయకులు, కార్యకర్తలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మహా ధర్నాను జయప్రదం చేయండి




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్మండల వ్యాప్తంగా ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని వచ్చే నెల సెప్టెంబర్ (1) న చౌటుప్పలమండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహా ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.గురువారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు సిపిఎం చౌటుప్పల మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య అధ్యక్షున జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో పాలకపక్షం లేకపోవడం వల్ల అనేక సమస్యలు పేరుకపోయాయని అన్నారు. ప్రధానంగా మంచినీళ్లు, విద్యుత్తు, మురికి కాలువలు లాంటి సమస్యలు గ్రామాలలో పెద్ద ఎత్తున తిష్ట వేశాయని మొన్న పడిన వర్షాలకు రోడ్లకు గుంతలు ఏర్పడ్డాయని మండలంలో ఉన్న విషపూరితమైన కెమికల్ కంపెనీలతో వచ్చేవిష కాలుష్యంతో ఊపిరితిత్తులు గుండె సమస్యలు కిడ్నీ సమస్యలు కాళ్ల నొప్పులు కీళ్ల నొప్పులతో అనేక రకంగా ఇబ్బంది పడుతున్న ప్రజలను పట్టించుకునే నాధుడే లేడని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమస్యలు పరిష్కరించమంటే అప్పులు చేసి ఎంతకాలం పనులు చేపించాలని ఆవేదన పడుతున్నారని అన్నారు. తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు కార్మికులు మహిళలు యువకులు , పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కృష్ణారెడ్డి కోరారు. ఇంకా సమావేశంలో మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మండల కార్యదర్శి వర్గ సభ్యులు తడక మోహన్ చింతల సుదర్శన్ బోయ యాదయ్య మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్ చెరుకు లక్ష్మమ్మ పల్లె మధు కృష్ణ ఆదిమూలం నందీశ్వర్ జక్కిడి దేవేందర్ రెడ్డి కొండే శ్రీశైలం బోదాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న రామాజీపేట యువత



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ మండల వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో చెరువులు కుంటల నుండి వరద నీరు రోడ్డుపై పారడంతో, వివిధ అవసరాల నిమిత్తం ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.ఈ సమయంలో లింగాపూర్ గ్రామానికి చెందిన గుగ్లావత్ కళ్యాణి పురిటి నొప్పులతో బాధపడుతూ వారి కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ కు ఫోన్ చేయగా, రాయికల్ నుండి లింగాపూర్ కు వెళ్లే ప్రధాన రహదారి రామాజీపేట, భూపతిపూర్ మధ్యలో గల రోడ్డు డ్యామ్ పై వరద నీరు ప్రవాహంతో అంబులెన్స్ కి వెళ్లేదారి లేకపోవడంతో, అక్కడే ఉన్న రామాజీపేట యువత తక్షణమే స్పందించి, జెసిబి సహాయంతో గర్భవతి ని అంబులెన్స్ దగ్గరికి చేర్చి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.అత్యవసర సమయంలో సహాయం చేసిన రామాజీపేట యువతను వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# భారీ వర్షాలు వరద ప్రవాహాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ : ఆగస్టు 28జగిత్యాల జిల్లాలో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల వల్ల వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయని,ఈ వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి కలెక్టర్ గురువారం రాయికల్ మండలంలోని రామాజీపేట-భూపతిపూర్, రాయికల్-ఇటిక్యాల, రాయికల్-మైతాపూర్ గ్రామాలకు వెళ్లే మార్గంలో ఉన్న బ్రిడ్జిలను పరిశీలించారు.భారీ వర్షాల కారణంగా మండలంలోని బ్రిడ్జిలు వాగులలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో ఆయా ప్రాంతాలలో స్థానిక పరిస్థితులను అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు.భారీ వర్షాలు, ఈదురు గాలులు,వరద ప్రవాహాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా వాగులు,చెరువులు,కల్వర్టులు,బ్రిడ్జీల వద్దకు ప్రజలు వెళ్లకూడదని హెచ్చరించారు.అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రయాణాలు చేయకూడదని సూచించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తమ కార్య స్థానాల్లో అందుబాటులో ఉండి ప్రజలకు తక్షణ సహాయక చర్యలు అందించాలని ఆదేశించారు. వర్షాలు గాలులు ఎక్కువగా ఉన్న సమయంలో విద్యుత్ స్తంభాలు, వైర్లు, ట్రాన్స్ఫార్మర్లు తాకకూడదని కరెంటు ప్రమాదాల నుండి రక్షణ కోసం అందరూ సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బింగి చిరంజీవి, తహసీల్దార్ నాగార్జున, ఎస్సై సుధీర్ రావు,నీటిపారుదల శాఖ డిఈ,ఏఈ, విద్యుత్ శాఖ ఏఈ నవీన్,ఆర్ఐ పద్మయ్య, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గంగమ్మ తల్లికి పూజలు చేసిన ..తహసీల్దార్ పర్వీన్ షేక్

ప్రజా గొంతుక //హత్నూర ఆగస్టు28//గురువారం హత్నూర తహసీల్దార్ పర్వీన్ షేక్ మండలంలోని కాసాల పెద్ద చెరువును సందర్శించారు. ఈ నేపథ్యంలో చెరువు కట్టను పరిశీలించారు.అనంతరం గంగమ్మ తల్లికి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువు నిండి అలుగు పారడంతో గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ముక్యంగా చిన్న పిల్లలు,ఎవరు చెరువు దగ్గరకు వెళ్లకుండా వాళ్ళ తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని తహసీల్దార్ సూచించారు. కాగ రెండు మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామంలో కూలిపోయిన ఇళ్లను పరిశీలించారు.ఇండ్లు కూలినవారికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేలా చూస్తామన్నారు.వీరి వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటంల వెంకటేష్, కటిక దేవేందర్,కోర ప్రభు కృష్ణ తదితరులు ఉన్నారు

# జూబంధం వాగును పరిశీలించిన కాపా సుధాకర్.






సత్తుపల్లి ఆగష్టు 28, ప్రజా గొంతుక న్యూస్ :తల్లాడ గొల్లగూడెం మధ్యలో ఉన్న జూ బంధం వాగును పరిశీలించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తల్లాడ గొల్లగూడెం మధ్యలో ప్రవహిస్తున్న జూబంధం వాగును పరిశీలించి రైతు సోదరులందరూ జాగ్రత్త వహించి వాగు వరద తగ్గిన తర్వాత రైతు సోదరులు తమ వ్యవసాయ పనులు చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ ప్రాంతం నుంచి తల్లాడకు తిరిగే జనాలు వాగు దాటేటప్పుడు తగిన జాగ్రత్త వహించాలని వాహనదారులు వరద పెరిగినప్పుడు చాలా బాధ్యతలు పాటించాలని చెప్పడం జరిగింది. ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, ప్రజలకు తెలియజేయడం జరిగింది. గొల్లగూడెం గ్రామ సెక్రెటరీ జొన్నలగడ్డ పరుశురాం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపా మహేష్, గొల్లగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇసినేపల్లి వెంకటేశ్వర్లు, గుండ్ల సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# డాక్టర్ రాంప్రసాద్ సేవలు మరువలేనివి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్యాదాద్రి భువనగిరి జిల్లాచౌటుప్పల్ మండలం పీపల్ పహడ్ గ్రామానికి చెందిన ప్రముఖ డాక్టర్ రామ్ ప్రసాద్ దశ దిన కర్మ లో పాల్గొని చిత్ర పటానికి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మునుకుంట్ల వెంకటేశం మాట్లాడుతూ డాక్టర్ రాంప్రసాద్ ప్రజా వైద్య సేవలు మరువలేనివని గుర్తు చేశారు.ఇట్టి కార్యక్రమంలో దోసపాటి అశోక్. మునుకుట్ల వెంకటేష్.పూలనగారి రమేష్ .తాళ్ల రమేష్.బోయపల్లి అరుణ్ కుమార్. ముప్పిడి శివ.మెట్టుపెంట రెడ్డి తొర్పునూరి రంజిత్ కుమార్ పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్లు విరాళం.




(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడెం మండలం రాంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి ప్రభుత్వ ఉపాధ్యాయుడు యాదయ్య పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్లను విద్య కోసం రెండు కంప్యూటర్లు విరాళంగా ఇవ్వడం జరిగింది. అలాగే లైన్స్ క్లబ్ సభ్యులు నీరుడిగా నీరుడు సందీప్ రెడ్డి ఒక కంప్యూటర్ ను అందజేశారు .విద్యార్థులభవిష్యత్తుకు కంప్యూటర్ విద్యా చాలా అవసరమని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి






ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఎరువుల చెక్ పోస్ట్, మంథని మున్సిపాలిటీకి సంబంధించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం ఏక్లాస్ పూర్ గ్రామంలో ఎంపిక చేసిన స్థలాన్ని, మంథని పట్టణ హెడ్ క్వార్టర్ లో ఉన్న పుష్కర ఘాట్ ను కలెక్టర్ సందర్శించారు. అనంతరం మంథని పురపాలక కార్యాలయంలో అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అడవి సోమన పల్లి గ్రామంలో 223 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాగా 193 బేస్మెంట్, 90 గోడల స్థాయి, 60 స్లాబ్ దశలో ఉన్నాయని తెలిపారు. చివరి దశలో ఉన్న 50 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.యూరియా చెక్ పోస్ట్ వద్ద 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని , సిబ్బంది షిఫ్ట్ పద్ధతిలో నియమించాలని, అక్రమ యూరియా రవాణా ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని అన్నారు. మంథని పట్టణంలో చేపట్టిన మున్సిపల్ భవనం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.పట్టణంలో ఆస్తి పన్ను వసూలు ఇంప్రూవ్ చేసుకోవాలని, వాణిజ్య వ్యాపార సంస్థల నుంచి ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ ఫీజులు 100 శాతం వసూలు చేయాలని అన్నారు. పట్టణంలో అనుమతులు లేకుండా ఎటువంటి నిర్మాణాలు జరిగిన వెంటనే కూల్చి వేయాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.

# శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి






ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంశ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏరియల్ మార్గం ద్వారా పెద్దపల్లి జిల్లా లోని గోలి వాడ పంప్ హౌస్ వద్ద ఉన్న హెలిపాడ్ వద్దకు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం అంతర్గాం లోని శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు ను సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి, టి పి సి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టుకు వస్తున్న వరద, ప్రస్తుతం ఉన్న నీటి నిలువ, దిగువకు వదులుతున్న వరద మొదలగు వివరాలను ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణ పకడ్బందిగా ఉండాలని, వరద ముగిసే సమయానికి ప్రాజెక్టు నీటి నిల్వ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని సీఎం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట ఇరిగేషన్ సి.ఈ. సుధాకర్ రెడ్డి, ఎస్.ఈ. శ్రీనివాస్ గుప్తా, అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, ఆర్డీవో గంగయ్య, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# భారీ వర్షాలు, వరద ప్రహహాల పట్ల ప్రజలు అపరిమితముగా,ఉండాలి :

## వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే దంపతులు:

సత్తుపల్లి ఆగష్టు 28, ప్రజా గొంతుక న్యూస్ :సత్తుపల్లి పట్టణం, వేంసూర్ రోడ్డు,కాకర్లపల్లి రోడ్డు,సిద్ధారం రోడ్డు నందు భారీ వర్షాల కారణంగా ఎగువ నుంచి భారీగా వరద నీరు రోడ్లపై వస్తుండటంతో ఆఆ ప్రాంతాలను పరిశీలించిన, సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్,మరియు తామర చెరువును పరిశీలించారు.లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. విజ్ఞప్తి చేశారు..లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని, ఆదేశించారు.ఇళ్లల్లో చిన్నపిల్లలు ఉంటే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి మున్సిపాలిటీ కమిషనర్ నరసింహ, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శుక్రవారం29 ఆగస్టు2025

# గట్టు మండలకేంద్రంలో రూ70లక్షలతోఅధునాతన భవన నిర్మాణం...



ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. జోగులాంబగద్వాలజిల్లాగట్టుమండలఅభివృద్ధి కొరకు నీతి అయోగ్ ద్వారా మంజూరైన కోటి రూపాయలనిధులనుండిరూ70లక్షలరూపాయలతో అదునాతనభవన నిర్మాణపనులనుచేపట్టడంజరుగుతుందనిజిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.గురువారంగట్టుమండల కేంద్రంలో నీతి ఆయోగ్ సంపూర్ణఅభియాన్,కార్యక్రమంలో భాగంగా గట్టుమండలఅభివృద్ధికి విశేష కృషి చేసిన జిల్లా స్థాయి,మండల స్థాయి అధికారులకు స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసిజిల్లాకలెక్టర్,సంబంధిత అధికారులకు మెమెంటో, సర్టిఫికెట్లతో ఘనంగాసత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,భారత ప్రధాన మంత్రి 2023లో దేశంలోఅత్యంతవెనుకబడిన500మండలాలనుగుర్తించి,వాటిఅభివృద్ధికొరకుగద్వాలజిల్లాలోనివెనుకబడినగట్టుమండలాన్నిఎంపికచేయడం జరిగిందన్నారు. అప్పటినుండి32సూచికలతో వివిధ రంగాలలో అభివృద్ధిపనులు,చేపడుతూ వెనుకబడిన గట్టు మండలాన్ని 100 వస్థానంనుండిదేశంలోనే ఐదవ స్థానానికి గట్టు మండలంనుతీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్,సంతోష్అన్నారుమండలఅభివృద్ధికిరాజకీయపరంగా,పరిపాలనాపరంగా అన్ని విధాల సహాయ సహకారాలతో మండలంలోవివిధశాఖల అధికారుల విశేష కృషి ఫలితంగా మంచి అభివృద్ధిని సాధించడం జరిగిందనిజిల్లాకలెక్టర్అన్నారు. దేశంలోఐదవ స్థానం రాష్ట్రంలోరెండవ స్థానం సాధించినందుకు గానురాష్ట్రగవర్నర్,జిల్లాఅధికారులకుఘనంగా సన్మానించారని,ఇదే స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో మంచిసేవలుఅందించినఅధికారులనుగుర్తించి సన్మానించుకోవాలనే ఉద్దేశంతో ఈ సన్మాన కార్యక్రమంనిర్వహించుకోవడం జరిగిందనిజిల్లా కలెక్టర్ అన్నారు. సమిష్టి కృషితోగట్టుమండలంలోవైద్య,విద్య,వ్యవసాయ రంగాలతో పాటు సామాజిక అభివృద్ధి, మౌలికసదుపాయాలను రాబోవురోజులలోఅధికారులు విశేష కృషి చేసి దేశంలో(గట్టు)మండలాన్ని మొదటి స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ అన్నారు.వికసిత్,భారత్-2047 లక్ష్యంగా దేశం అన్నిరంగాలలోఅభివృద్ధి చెందే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లాకలెక్టర్,సూచించారు.వైద్య,విద్యారంగాలతో పాటు అంగన్వాడి కేంద్రాలలో అవసరమైన మరుగుదొడ్లు, త్రాగునీటి సదుపాయంతో పాటు అవసరమైనఅంగన్వాడి భవనాలను ఏర్పాటు చేసుకుంటేరాబోవుసమయంలోఆస్పిరేషన్,బ్లాక్ క్రింద జిల్లా దేశంలోని మొదటిస్థానంచేరుకుంటుందన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలపైప్రత్యేక,శ్రద్ధవహించి బేసిక్ విద్యను అందిస్తేఅదివారిభవిష్యత్తులోఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. మండలంలో బాల్యవివాహాలనునిర్మూలించినప్పటికీని, ఆడపిల్లల చదువు పట్ల ప్రత్యేకశ్రద్ధవహించాల్సినఅవసరంఉందనిజిల్లా కలెక్టర్ అన్నారు.గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,సంపూర్ణత అభియాన్ లో గట్టు మండలఅభివృద్ధికిగాను దేశంలో 5వ స్థానం సాధించడంలోప్రతిఒక్కరిపాత్రఉందనిఈవిజయం గట్టు కుటుంబం సాధించిన ఘనత అని ఆయన అభివర్ణించారు. గట్టుమండలంవెనుకబడిన ప్రాంతం కాబట్టి ఆనవాయితీగా ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ఇక్కడినుండేప్రారంభించుకోవడంజరుగుతుందన్నారు.మీరుచేసినసేవలను దేశం గుర్తించి ఐదవస్థానంకల్పించిందని,రాబోవు రోజులలో గట్టుమండలంరూపురేఖలు మార్చే విధంగాఅన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుకు సాగుదామని జిల్లా కలెక్టర్ అన్నారు. మండలంలో విద్యవైద్య వ్యవసాయ రంగాలతో పాటు ఇతర ప్రాధాన్యత రంగాలలో విశేష కృషి ఫలితంగా దేశ స్థాయిలో గుర్తింపుతోపాటుమండలఅభివృద్ధికికోటిరూపాయలుప్రోత్సాహంపొందడంహర్షించదగ్గవిషయమన్నారు.మండలంలో పనిచేస్తున్న అధికారుల సమిష్టి కృషి ఫలితంగా రాబోయే రోజులలోగట్టు మండలాన్ని దేశంలో మొదటిస్థానందక్కించుకోవాలని ఎమ్మెల్యే కృష్ణ మోహన్,రెడ్డిఆకాంక్షించారు.



## అకాల వర్షాలతో రోడ్డుని గుంతల మయం పట్టించుకోని అధికారులు

తరిగొప్పుల మండలంప్రజా గొంతుక ప్రతినిధి అక్కరాజుపల్లి నుండి పోతారం వెళ్లే మార్గంలో అకాలంగా కురిసిన వర్షాల కారణంగా రోడ్లన్నీ గుంతలుగా మారి రోడ్డు మార్గంలో వెళ్లే మార్గంలో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు దయచేసి ఈ రోడ్లు మరమ్మతు చేసి వాహనదారులకు సహకరించగలరని ప్రజలు కోరుతున్నారు.

## యూరియా సరఫరాలో కేంద్రం విఫలం



ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 28/ కొత్తగూడెం: డిమాండుకు అనుగుణంగా రైతులకు యూరియా సరఫరా చేయడంలో కేంద్రంలోని మోడీ సర్కార్ పూర్తిగా విఫలమైందని సిపిఐ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల నాయకులు ఆరోపించారు. యూరియా కొరతను నివారించాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎస్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండల తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులకు సకాలంలో యూరియా అందకపోవడం రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేస్తామని చెప్పిన కేంద్రం ఇప్పటివరకు 5.62 లక్షల మెట్రిక్ టన్నుల యురియానే అందించి చేతులు దులుపుకుందని, దీంతో యూరియా కొరత ఏర్పడి రైతులు దిక్కుతోచని స్థితిలోకి చేరారని, ఇప్పటికే అప్పులఊబిలో కూరుకుపోయిన రైతులు యూరియా కొరతతో మరింత నష్టాలబారినపడి ఆత్మహత్యలకు ప్రేరేపించబడే ప్రమాదం పరిస్థులు ఏర్పడ్డాయన్నారు. తక్షణమే డిమాండుకు అనుగుణంగా యూరియా సరఫరా చేయాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో నాయకులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు, దీటి లక్ష్మీపతి, జక్కుల రాములు, దారా శ్రీనివాస్, నూనావత్ గోవిందు, గుత్తుల శ్రీనివాస్, షాహీన్, నీడాల సుధాకర్, రాంజీ, కోడి లింగయ్య, జలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ మున్సిపల్ లో ఆడిందే ఆట పాడిందే పాట

దుండిగల్ గండిమైసమ్మ అగస్ట్ 28 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గండి మైసమ్మ మున్సిపల్ పరిధిలో ముడుపులు తీసుకుని అక్రమ షెడ్ల నిర్మాణాలకు సహకరిస్తున్నట్టు బహిరంగ సమాచారం. మున్సిపల్ అధికారుల అండదండలతో అడ్డగోలుగా అక్రమ షెడ్ల నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణదారులు.మున్సిపల్ పరిధిలోని బోరం పేట వార్డు సింహపురి కాలనీలో గత కొన్ని రోజులుగా అక్రమషెడ్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల భారీ అక్రమషెడ్లు వెలుస్తున్న అధికారులకు తెలిసికూడా ఏమితేలవనట్టు వ్యవహరించడం తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది. అధికారులు క్రింది స్థాయి సిబ్బంది అండదండలతోనే సింహపురి కాలనీలో అక్రమ షెడ్ల నిర్మాణాలు ప్రధాన రోడ్డులో, లోపల రోడ్డులో విచ్చలవిడిగా నిర్మాణాలు కొన సాగుతున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.అక్రమ షెడ్లను, నిర్మానణాలను అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా జిల్లా అధికారులు,జోనల్ అధికారులు ఉన్నతాధికారులు దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి బౌరంపేట సింహపురి కాలనీలో పిలుస్తున్న చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




## జిల్లా యంత్రాంగానికి మార్గనిర్దేశం చేసిన మంత్రి సీతక్క

ప్రజాగొంతుక. న్యూస్ కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితులపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ, ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ఎస్పీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, స్పెషల్ ఆఫీసర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఫైర్ అదనపు డీజీ నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్రతో పాటు అనేకమంది ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సమీక్షలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా పనిచేశారని, క్లౌడ్ బరస్ట్ కారణంగా ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గాల్లో ఏర్పడిన భయంకర వరద పరిస్థితులను ఎదుర్కొని ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించగలిగారని పేర్కొన్నారు. హాస్టల్లో చిక్కుకున్న 300 మంది విద్యార్థులను రక్షించడం, పోచారం డ్యామ్ కింద మునిగిపోయిన 14 గ్రామాల ప్రజలను రాత్రికి రాత్రే పునరావాస కేంద్రాలకు తరలించడం వంటి చర్యలు అధికారుల కృషి, సమన్వయానికి నిదర్శనమని మంత్రి అభినందించారు.మండల స్థాయికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం అందించాలని, వాగులు, చెరువుల కింద ఉన్న గ్రామాల ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తూ నష్టం జరగకుండా అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి పని చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు

## గణేశుడి ఆశీస్సులతో సర్వ సుఖాలు-కలగాలి



వనపర్తి జిల్లా ప్రజా గొంతుక ఆగస్టు 28 : రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరికి, పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని కాలనీవాసులు మాట్లాడుతూ.. ఓల్డ్ యూకో బ్యాంక్ కాలనీవాసులు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని అదేవిధంగా ప్రతి కుటుంబం ప్రగతికి, లక్ష్యాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా, ఆ గణపతి అందర్నీ అనుగ్రహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.మీ కష్టాలను తొలగించి, మీ జీవితంలో సంతోషాలు వెల్లివిరియాలని మనసారా విగ్నేశ్వరుని కోరుకుంటూ, వాడ వాడలా మండపాలు నెలకొల్పి భక్తి శ్రద్దలతో గణేష్ నవరాత్రి వేడుకలు జరుపుకునే ప్రజలందరికి సకల శుభాలు కలగాలని కోరుకుంటూ భక్తిశ్రద్ధలతో మండపాలు నిలబెట్టి, ఆనందోత్సవాలతో, ఆయురారోగ్యాలతో, గణేశుని పూజిస్తున్న ప్రజలకు సకల సుఖాలు కలగజేయాలని ఆ వినాయకున్ని ప్రార్థిస్తున్నట్లు కాలనీవాసులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవేంద్రం రాజు ఏం రాజు అంజి శివకృష్ణ తిరుపతి కిషోర్ రఘు యాది రాజేష్ శేఖర్ శ్రీకాంత్ రవి తదితరులు పాల్గొన్నారు

## అధిక వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు నిత్యం కురుస్తున్న అధిక వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సుల్తానాబాద్ ఎస్సై సిహెచ్ శ్రావణ్ కుమార్ తెలిపారు. గురువారం మండలం లో విస్తృతంగా పర్యటించిన అనంతరం మాట్లాడుతూ, మానేరు పరివాహక ప్రాంతం ఉద్వితం గా ప్రవహిస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ లోని లోయర్ మానేరు డ్యాం గేట్లు ఎత్తే అవకాశం ఉన్నందున మానేరు పరివాహక ప్రాంతంలో ఉన్న గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజ లెవరు వాగు దాటే ప్రయత్నాలు చేయవద్దని రైతులు పొలాలకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని ఇసుక కొరకు ట్రాక్టర్లు ఓనర్లు డ్రైవర్లు ఎవరు మానేరు వాగు లోకి వెళ్ళవద్దని అలాగే చేపల వేటకు ఎవరు వెళ్లకూడదని బర్ల, గొర్ల మేకల కాపర్లు రైతు కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధిక వర్షాల ద్వారా ప్రాణ ఆస్తి నష్టాలు వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని శిథిల అవస్థలో ఉన్న ఇండ్లలో ఎవరు నివసించవద్దని మానేరు పరివాహక ప్రాంతం చుట్టుపక్కల ఉన్నవారు సురక్షిత ప్రాంతాలలో ఉండాలని సూచించారు. ప్రజలు ఎవరు కూడా అత్యవసర పరిస్థితి అయితే తప్ప బయటకు రాకూడదని కోరారు.

## సిఐటియు 13వ జిల్లా మహాసభల ఆహ్వాన సన్నాహ సమావేశం




ప్రజా గొంతుక ఆగస్టు 28 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ సిఐటియు నల్గొండ జిల్లా మహాసభల ఆహ్వాన సన్నాక సమావేశం నల్ల వెంకటయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి హాజరై మాట్లాడుతూ.. ప్రతిసాత్మకమైనటువంటి దేవరకొండ పట్టణంలో జిల్లా మహాసభ నిర్వహించడం కార్మిక వర్గం అంతా ఐక్యంగా ఈ మహాసభలు జయప్రదం కోసం కృషి చేయాలని తెలిపారు. సిఐటియు జిల్లాలోని సంఘటిత సంఘటితంగా కార్మికుల సమస్యల మీద నిరంతరం పోరాటాల నిర్వహిస్తుంది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ దేశంలో అనేక ఆందోళన పోరాటాలని నిర్వహిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై పోరాడుతున్నామని మతోన్మాద కార్పొరేట్ కర్త విధానాన్ని వ్యతిరేకంగా అనేక ఆందోళన పోరాటాలు నిర్వహిస్తూ కార్మిక వర్గాన్ని ఐక్యపరుస్తున్నము. ఈ సందర్భంగా ఆహ్వాన సంఘాన్ని 200 మందితో కమిటీ వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు సలీం, కంబాలపల్లి ఆనందు,నాగంటి నాగరాజు, బిజిలి లింగయ్య, వాడపల్లి యాదగిరి,జ్యోతి, శైలు, లక్ష్మి, కోటమ్మ, రాసునూరి ముత్యం,బుడిగ, వెంకటేష్, పర్వత రెడ్డి,కాషాయ్య, నర్సిహ్మా, రవి,జబ్బార్, సర్వన్, నాగయ్య, బద్రు ,శివలిగాం తదితరులు పాల్గొన్నారు